

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.


సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 27 మే 2026 | వెల : 4/-

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు'

- రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా?
- అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు
- ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది
- ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర




## దేశంలోకి చొరబాట్లు.. అక్రమ వలసదారులపై ఉన్నతస్థాయి కమిటీ

- అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది.
- గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశాం
- జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమత్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారింది



హైదరాబాద్

అక్రమ వలసలు, ఇతర కారణాల వల్ల దేశంలో చోటుచేసుకుంటున్న అసహజ జనాభా మార్పులను నియంత్రించేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటోంది. దీనిపై దర్యాప్తు జరిపేందుకు ఓ ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. గతంలో ప్రధాని మోదీ ప్రకటన ఆధారంగా రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో దీనిని ఏర్పాటు చేశామన్నారు. జనాభా మార్పు సమస్య భారతదేశ సార్వభౌమ త్వానికి, జాతీయ భద్రతకు, సామాజిక సమతుల్యతకు, ఆదివాసీ సమాజాల పరిరక్షణకు ఒక పెద్ద సవాలుగా మారిందని పేర్కొన్నారు. కమిటీకి రిటైర్డ్ జడ్జి జస్టిస్ ప్రకాష్ ప్రభాకర్ నావోలేకర్ అధ్యక్షత వహిస్తారని.. మాజీ ఐఏఎస్ అధికారి దుర్గా శంకర్ మిశ్రా, మాజీ ఐపీఎస్ అధికారి బాలాజీ శ్రీవాస్తవ, ఆర్థికవేత్త డాక్టర్ షమికా రవి సభ్యులుగా ఉంటారని అమిత్‌షా తెలిపారు.




## రూ.వెయ్యి కోట్ల స్కామ్.. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు

- "పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు
- దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

# ఉక్కిరిబిక్కిరి


- కాల్చేసే ఎండ, వడగాలులు
- రాష్ట్రమంతటా రెడ్, ఆరెంజ్ అలర్ట్
- ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై భానుడి ప్రతాపం
- ఉష్ణోగ్రతలు, వడగాలులతో జనం ఉక్కిరిబిక్కిరి
- పలు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణశాఖ
- అతి తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం



హైదరాబాద్

వేసవి రాకతో సూర్యుడు మండుటెండలతో తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఒకవైపు తీవ్రమైన ఎండలు, మరోవైపు వడగాలుల మధ్య నలిగిపోతూ ప్రజలు ప్రతిరోజూ బాధపడుతున్నారు. బయటకు వెళ్లటానికి కూడా భయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం ఈ వేడిని తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటే, పట్టణవాసుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. తెలంగాణపై ప్రచండ భానుడు ఉగ్రరూపం ప్రదర్శిస్తున్నాడు. ఒక వైపు తీవ్రమైన ఎండ మరోవైపు అతి తీవ్రమైన వడగాల్పులు, ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాలపై ఎండల తీవ్రత అధికంగా ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం - మిగతా3లో

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం



- సింధు జలాలు పూర్తిగా వినియోగంలోకి!
- హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్
- బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్‌కు కేంద్రం ఆమోదం

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

- కీలక ఖనిజాలు, అరుదైన లోహాల సరఫరాపై ఒప్పందం ఖరారు
- వ్యూహాత్మక ఖనిజాలు, రేర్ ఎర్త్ సప్లై చైన్ల రక్షణ కోసం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న భారత్, అమెరికా



## కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

- ఢిల్లీలో క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం
- కీలక నిర్ణయం తీసుకున్న క్వాడ్ సభ్యదేశాలు
- రేర్ మినరల్స్ సరఫరా గొలుసులను బలోపేతం చేయడం కోసం 20 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నిర్ణయం



# తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం



- 10 రోజుల్లోనే అకౌంట్లోకి రూ.5 లక్షలు.. రేషన్ కార్డు ఉంటే చాలు..
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని వర్తింపచేయనుంది
- ఈ పథకం ద్వారా రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతీ కుటుంబానికి బీమా కల్పించనున్నారు
- త్వరలో విధివిధానాలు ఖరారు కానున్నాయి.

హైదరాబాద్

తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ శుభవార్త అందించింది. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని జూన్ 2వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సిద్ధమైంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కొత్త పథకాన్ని ప్రారంభించనున్నారు. అయితే ఇవాళ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో కేబినెట్ సబ్ కమిటీ భేటీ కానుంది. అభివృద్ధి, సంక్షేమంపై మంత్రులు సమీక్షించనున్నారు. ఈ సమావేశంలో ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు, విధివిధానాలపై చర్చించనున్నారు. ఇప్పటికే విధివిధానాలు దాదాపుగా ఖరారు అయ్యాయి. పథకం ఎవరికి వర్తింపచేయాలి.. అర్హతలు ఏంటి? ఎలా అమలు చేయాలి అనేదానిపై గైడ్ లైన్స్ రూపొందించారు. అర్హతలు ఇవే. రేషన్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలి వయస్సు 18 నుంచి 60 ఏళ్ల మధ్య - మిగతా3లో



## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు

- సీఎన్‌జీ ధరల పెంపుపై కాంగ్రెస్ ఫైర్
- మరోసారి సీఎన్‌జీ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ ఫైర్
- ప్రధాని మోదీని ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ అంటూ ఘాటు వ్యాఖ్యలు

# తల్లిదండ్రులకు బిగ్ రిలీఫ్..

- ఆ విషయంలో ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం సీరియస్ వార్నింగ్!
- తెలంగాణ విద్యాశాఖ ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలకు కీలక హెచ్చరిక జారీ
- విద్యార్థులు, తల్లిదండ్రుల వ్యక్తిగత సమాచారాన్ని థర్డ్-పార్టీ ఏజెన్సీలకు విక్రయిస్తే చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తప్పవు
- డేటా గోప్యతను కాపాడి, విద్యార్థుల ప్రైవసీకి భంగం కలిగించకుండా చూడాలని రాష్ట్రంలోని అన్ని పాఠశాలకు ఆదేశాలు జారీ చేసింది




హైదరాబాద్

ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల యాజమాన్యాలకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ గట్టి హెచ్చరిక జారీ చేసింది. అడ్మిషన్ల పేరుతో సేకరిస్తున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రుల వ్యక్తిగత సమాచారాన్ని కొందరు అక్రమార్కులు ప్రైవేట్ ఏజెన్సీలకు విక్రయిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ కీలక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల పేర్లు, వారి మొబైల్ నంబర్లు, తల్లిదండ్రులు లేదా గార్డియన్ల ఫోన్ నంబర్లు, ఇంటి అడ్రస్ వంటి అత్యంత గోప్యమైన, సున్నితమైన సమాచారాన్ని ఎట్టి - మిగతా3లో

# రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్‌కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్-బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.

**ప్రాజెక్ట్ పూర్తి వివరాలు**

చినాబ్- బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్-స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ (చీన్వూజ) చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

**హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి**

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక



ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

"చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు." అని ప్రవీణ్? శర్మ అన్నారు.

2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్-యమునా లింక్ (ఎస్‌వైఎల్) వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. "భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఎస్‌వైఎల్ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్-స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది." అని అన్నారు. చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు. లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.

**పంజాబ్-హరియాణ జల వివాదం**

పంజాబ్, హరియాణల మధ్య వివాదం రావి, బియాస్ నదుల నీటి పంపిణీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఈ వివాదానికి అతిపెద్ద అంశం సట్లెజ్-యమునా లింక్ (ఎస్‌వైఎల్) కాలువ ప్రాజెక్ట్. 1966లో పంజాబ్ నుంచి హరియాణను వేరు చేసిన తర్వాత ఈ వివాదం ప్రారంభమైంది. ఇది నదీ జలాల పంపిణీపై విభేదాలకు దారితీసింది. 1976లో పంజాబ్, హరియాణలకు చెరో 3.5 మిలియన్ ఎకరా అడుగుల (ఎంఏఎఫ్) అదనపు రావి-బియాస్ జలాలను కేంద్రం కేటాయించింది. తర్వాత 1981లో పంజాబ్, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు జల-పంపకం ఒప్పందాన్ని అమలు చేయడానికి ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కిందనే ఎస్‌వైఎల్ కాలువ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఈ ప్రతిపాదిత ఎస్‌వైఎల్ కాలువ 214 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ కాలువ ద్వారా పంజాబ్ నుంచి హరియాణకు రావి-బియాస్ నదుల నుంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. దీని మొత్తం పొడవులో 122 కిలోమీటర్లు పంజాబ్‌లో, 92 కిలోమీటర్లు హరియాణలో నిర్మించాల్సి ఉంది. హరియాణ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని చాలా కాలం క్రితమే పూర్తి చేసింది. అయితే, పంజాబ్ 1982లో నిర్మాణం ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనులను నిలిపివేసింది. 1990లో ఈ కాలువ చీఫ్ ఇంజనీర్ హత్యకు గురవడంతో నిర్మాణం నిలిచిపోయింది. పూర్తయిన కాలువలోని కొన్ని భాగాలను ఆ తర్వాత మట్టితో పూడ్చివేశారు. "ఈ ప్రాజెక్ట్ దేశానికి, హిమాచల్ ప్రదేశ్? ప్రజలకు ప్రయోజనకరమైనది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ చర్య చాలా అవసరం. ఏదేమైనా దేశ నీటి వనరులను ప్రజల శ్రేయస్సు కోసం ఉపయోగించుకోవాలి. ఈ ప్రాజెక్ట్ ద్వారా చినాబ్ నీటి ప్రతి చుక్కను ఉపయోగించుకోవడమే కాకుండా బియాస్ నదికి కూడా మళ్లించుకోవచ్చు. ముఖ్యంగా హిమాచల్ విద్యుత్? ఉత్పత్తి రంగానికి కూడా ప్రోత్సాహం లభిస్తుంది."

రాజ్‌కుమార్ వర్మ, జలవిద్యుత్ నిపుణుడు "నరేంద్ర మోదీ ప్రభుత్వం మొదట సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. ఆ తర్వాత ఇప్పుడు దేశ నదీ జలాలను ఇక్కడి ప్రజల కోసమే ఉపయోగించాలని నిర్ణయించింది. చినాబ్, జీలం నదులపై రెండు ప్రాజెక్టులకు ఆమోదం లభించడం హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూరుస్తుంది. చినాబ్ ఉపనది చంద్రభాగ నది మళ్లింపు నీటి కొరతను పరిష్కరించడంలో సహాయపడటమే కాకుండా, విద్యుత్ ఉత్పత్తికి కొత్త అవకాశాలను కల్పిస్తుంది." అని బీజేపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ కరణ్ నందా అన్నారు. "చినాబ్, వితస్తా నదుల జలాలు మనవే. భవిష్యత్తులోనూ మనవిగానే ఉంటాయి. ఈ వనరులను ఇకపై మన పౌరుల కోసమే వినియోగిస్తాం. సింధు జలాల ఒప్పందాన్ని దేశానికి ప్రయోజనకరమైనదిగా పరిగణించలేము. ఈ ప్రాజెక్టు ద్వారా సరిహద్దు బయట నుంచి వచ్చే ఉగ్రవాదానికి భారతదేశం తగిన రీతిలో గట్టి సమాధానం ఇస్తుంది." రచయిత-సంపాదకుడు నవనీత్ శర్మ అన్నారు.

# కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్లు సమీకరణ

కేంద్రీకృత ప్రపంచ సరఫరా నెట్‌వర్క్‌లపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా క్వాడ్ దేశాలు (భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్) కీలక నిర్ణయం తీసుకున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడుల రూపంలో కీలక ఖనిజాల సరఫరా గొలుసులను బలోపేతం చేయడానికి 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించేందుకు ఒక ప్రతిష్టాత్మక ప్రణాళికను ఆవిష్కరించాయి. ఈ మేరకు భారత్, అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్ సంయుక్తంగా 'క్వాడ్ క్రిటికల్ మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను విడుదల చేశాయి.

**ఫ్రేమ్‌వర్క్‌లో కీలక అంశాలు**

ఈ ఫ్రేమ్‌వర్క్ అధునాతన సాంకేతికతలు, స్వచ్ఛ ఇంధన వ్యవస్థలు, సెమీ కండక్టర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, టెలీ కమ్యూనికేషన్లు, రక్షణ రంగ తయారీకి అవసరమైన కీలక ఖనిజాల తవ్వకం, శుద్ధి, పునరుద్ధరణలో సహకారానికి ఒక విస్తృతమైన మార్గసూచిగా మారనుంది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో కీలక ఖనిజాలు, సముద్ర భద్రత, ఇంధన సమస్యలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు దిల్లీలో సమావేశమై చర్చలు జరిపిన అనంతరం ఈ పరిణామం చోటుచేసుకుంది.

**దిల్లీలో క్వాడ్ సమావేశం**

కాగా, దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో క్వాడ్ విదేశాంగ మంత్రులు సమావేశం మంగళవారం జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఆస్ట్రేలియా, జపాన్, అమెరికాకు చెందిన విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు. ఈ క్రమంలో ప్రపంచ ఇంధన పరివర్తన, ఉన్నత సాంకేతిక పరిశ్రమలకు కీలకమైన లిథియం, కోబాల్ట్, నికెల్, గ్రాఫైట్ వంటి అరుదైన ఖనిజాల లభ్యతకు సంబంధించి సరఫరా గొలుసులోని బలహీనతలు, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ పోటీపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో 'క్వాడ్ క్రిటికల్



మినరల్స్ ఇనిషియేటివ్ ఫ్రేమ్‌వర్క్'ను నాలుగు దేశాలు విడుదల చేశాయి. ఈ ఫ్రేమ్‌వర్క్ కింద క్వాడ్ భాగస్వాములు ఆర్థిక విధాన సాధనాలు, వ్యూహాత్మక పెట్టుబడులు ద్వారా సురక్షితమైన, వైవిధ్యమైన, న్యాయమైన ఖనిజ మార్కెట్ల అభివృద్ధికి మద్దతు ఇవ్వాలని భావిస్తున్నారు. ప్రభుత్వ మద్దతుగల ఆర్థిక యంత్రాంగాలు, ప్రైవేట్ రంగ భాగస్వామ్యం ద్వారా 20 బిలియన్ డాలర్ల వరకు సమీకరించాలనే ప్రతిపాదన ఈ చొరవలో ఒక ప్రధానాంశంగా ఉంది. రుణ సాయం, హామీలు, బీమా, ఈక్విటీ భాగస్వామ్యం, వ్యూహాత్మక ప్రాజెక్టుల కోసం వాణిజ్య ఆఫ్టేక్ ఏర్పాట్లు ఉండవచ్చని ఫ్రేమ్‌వర్క్ తెలియజేస్తోంది. క్వాడ్ దేశాలు 'క్వాడ్ నెక్సస్' ఉన్న ప్రాజెక్టులను గుర్తించి, వాటికి మద్దతు ఇవ్వాలని కూడా యోచిస్తున్నాయి. ఈ చొరవ ప్రపంచ కీలక ఖనిజ సరఫరా గొలుసులలో అధిక కేంద్రీకరణను తగ్గించడంతో పాటు, ఇండో-పసిఫిక్ ప్రాంతమంతటా పారిశ్రామిక స్థితిస్థాపకతను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఫ్రేమ్‌వర్క్ నియంత్రణా సమన్వయం, జాతీయ భద్రతా రక్షణ చర్యలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుంది. ఈ ఫేమ్‌వర్క్‌లో అనుమతులు, లైసెన్సింగ్ వ్యవస్థలను మెరుగుపరచడం, నియంత్రణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, జియోగ్రాఫికల్ మ్యాపింగ్, వనరుల అంచనాలో సాంకేతిక నైపుణ్యాన్ని పంచుకోవడం వంటి విషయాలలో తాము సహకరించుకుంటామని క్వాడ్ సభ్యదేశాలు తెలిపాయి.

# జూన్ 1 నుంచి 'ధరల బాదుడు' మొదలా?

దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఇది కేవలం వాహనదారులకు షాక్ మాత్రమే కాదు.. రాబోయే భారీ ఆర్థిక తుపానుకు సంకేతమా? అనే చర్చ మొదలైంది. అమెరికా--ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి సంక్షోభం కారణంగా. భారతదేశంలో ఇంధన ధరలను పెంచారు. అయితే ఈ పెంపు ప్రభావం ప్రతి ఇంటి బడ్జెట్‌ను కుదిపేసే పరిస్థితి రావొచ్చని నిపుణులు అంటున్నారు. ఇటు.. సోమవారం మే 25న పెట్రోల్ పై లీటర్‌కు రూ. 2.61 డీజిల్‌పై 2.71 చొప్పున పెరిగింది. ఆర్థిక వ్యవస్థలో రవాణా రంగానిది ముఖ్యపాత్ర. కూరగాయల నుంచి పాలు వరకు.. ఆన్‌లైన్ డెలివరీ నుంచి విమాన టికెట్ల వరకు.. అన్నీ డీజిల్, పెట్రోల్‌పైనే ఆధారపడతాయి. దాంతో ఇంధన ధరలు పెరిగిన ప్రతిసారీ ఆ ప్రభావం సామాన్యుడి జేబుపైనే పడుతుంది. ముందుగా ప్రజా రవాణాలో బస్సులు, ఆటోలు, క్యాబ్‌లు, ట్యాక్సీల ఛార్జీలు పెరగొచ్చని తెలుస్తోంది. సరుకు రవాణా ఖర్చులు పెరిగితే మార్కెట్‌లో కూరగాయలు, పండ్లు, ధాన్యాలు, పాల ధరలు మరింత పెరగొచ్చు. ఇప్పటికే కమర్షియల్ గ్యాస్ ధరలు పెరిగాయి. త్వరలోనే గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్ రేట్లు కూడా పెరగొచ్చని అంచనా. ఇక ఫుడ్ డెలివరీ యాప్‌లు, ఈ-కామర్స్ కంపెనీలు కూడా డెలివరీ ఛార్జీలను పెంచవచ్చు. ప్రస్తుతం డిస్కౌంట్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్న కంపెనీలు.. పెరిగిన లాజిస్టిక్స్ ఖర్చుల కారణంగా ఆ ఆఫర్లను తగ్గించే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి దారుణంగా మారే ప్రమాదం ఉంది. ట్రాక్టర్లు, మోటార్లు, నీటి పంపులు వంటి వ్యవసాయ పరికరాల కోసం రైతులు డీజిల్‌పైనే ఆధారపడతారు. డీజిల్ ధరలు పెరగడం వల్ల సాగు ఖర్చులు పెరిగి.. చివరకు ఆ భారం ఆహార ధరల రూపంలో ప్రజలపైనే పడుతుంది. ఇప్పటివరకు ఇన్‌ఫ్లేషన్‌ను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గిస్తూ వచ్చింది. కానీ అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరగడం, అమెరికా--ఇరాన్ ఉద్రిక్తతలు చల్లారే సూచనలు లేకపోవడం, హర్మూజ్‌లో అనిశ్చితితో రాబోయే రోజుల్లో మరిన్ని ధరల పెంపు తప్పదన్న చర్చ వినిపిస్తోంది.

## సంపన్న మిత్రుల కోసం మోదీ ప్రజలను దోచుకుంటున్నారు



దేశ రాజధాని దిల్లీలో సీఎన్‌జీ ధరలను కేంద్రం మరోసారి పెంచడంపై కాంగ్రెస్ మండిపడింది. కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన సంపన్న స్నేహితులకు ప్రజలను నుంచి దోచిపెడుతున్నారని ఆరోపణలు గుప్పించింది. గత 12 రోజుల్లోనే నాలుగు సార్లు సీఎన్‌జీ ధరలు పెంచారని పేర్కొంటూ ప్రధాని మోదీ 'ఇన్‌ఫ్లేషన్ మ్యాన్' అంటూ వ్యగ్యాస్త్రాలు సంధించింది. దిల్లీలో సీఎన్‌జీ ధరలను మంగళవారం కిలోకు రూ.2 కేంద్ర ప్రభుతం పెంచింది. తాజా పెంపుతో దేశ రాజధానిలో సీఎన్‌జీ ధర రూ.83.09కి చేరింది. గత 15 రోజుల వ్యవధిలో కేంద్ర ప్రభుత్వం నాలుగోసారి ధరలను పెంచింది. మే 15, 26 తేదీల్లో రూ.2 చొప్పున, మే 18, 23 తేదీల్లో రూ.1 చొప్పున ధరలు పెరిగినట్లు కాంగ్రెస్ విమర్శించింది. సీఎన్?జీ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ సోషల్? మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించింది. "ఇన్‌ఫ్లేషన్ మ్యాన్ మోదీ ప్రజలపై కొరడా ఝుళిపించారు. సీఎన్‌జీని మళ్లీ రూ.2 పెంచారు. కేవలం 12 రోజుల్లోనే రూ.6 పెరిగింది" అంటూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు ఎక్కు పెట్టింది. సామాన్య ప్రయాణికులపై ప్రభావం దిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో అత్యధిక సంఖ్యలో క్యాబ్‌లు, ఆటోలు, టాక్సీలు, పబ్లిక్ రవాణా వాహనాలు సీఎన్‌జీపైనే నడుస్తుంటాయి. వరుసగా ధరలు పెరుగుతుండటం వల్ల రవాణా ఖర్చులు పెరిగి, ఆ ప్రభావం సామాన్య ప్రయాణీకులపై పడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రత్యామ్నాయ ఇంధనంగా భావించే సీఎన్‌జీ ధరలు కూడా ఇలా రికార్డు స్థాయికి చేరుతుండటం పట్ల వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతానికి ఈ ఇబ్బంది కేవలం దిల్లీ వాహనదారులకు మాత్రమే. అయితే, అంతర్జాతీయంగా ముడి చమురు, సహజ వాయువు ధరల పెరుగుదల ఇలాగే కొనసాగితే, రాబోయే రోజుల్లో ఇతర రాష్ట్రాల్లో కూడా ఇంధన కంపెనీలు ధరలను పెంచే అవకాశం ఉంది. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు కూడా వరుసగా పెరుగుతుండటంతో రవాణా, లాజిస్టిక్స్ ఖర్చులు మరింత అధికమయ్యే పరిస్థితి నెలకొంది.

**విమర్శలను ఖండించిన కేంద్రం**

సీఎన్?జీ ధరల పెంపుపై వస్తున్న విమర్శలను కేంద్ర ప్రభుత్వం ఖండించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు పెరగడంతో వినియోగదారులపై భారం తగ్గించేందుకు మార్చి 27న పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.10 చొప్పున తగ్గించినట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ తెలిపారు. ఈ నిర్ణయం వల్ల కేంద్రానికి సుమారు రూ.14 వేల కోట్ల పన్ను ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు.

**గత 12 ఏళ్లలో ఆర్థిక విధ్వంసం : మనీశ్ తివారీ**

కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారీ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలను తప్పుపడుతూ, బీజేపీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతింటోందని ఆరోపించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? ఇటీవల ప్రస్తావించిన ఇంధనం, ఎరువులు, ఫారిన్ ఎక్స్ఛేంజ్ సంక్షోభాలపై స్పందించిన తివారీ గత 12 ఏళ్లలో జరిగిన ఆర్థిక విధ్వంసమే దీనికి కారణమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన విమర్శలు చేశారు. దేశంలో ఇంధన దిగుమతులపై ఆధారపడటం పెరిగిందని తివారీ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ అవసరాల్లో 88 శాతం ముడి చమురును దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. దిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.102.12కి చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. అలాగే ఎరువుల దిగుమతుల ఖర్చు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 18 బిలియన్ డాలర్లకు చేరిందని, 2013-14లో ఇది కేవలం 6.58 బిలియన్ డాలర్లే అని పేర్కొన్నారు. విదేశీ మారకపు విలువ విషయంలో కూడా రూపాయి బలహీనపడిందని, 2014 మే 16న ఒక డాలర్ విలువ రూ.58.50 ఉండగా ప్రస్తుతం అది రూ.95.32కు చేరిందని వివరించారు.

## భారత్, అమెరికా మధ్య ల్యాండ్‌మార్క్ డీల్

వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్, ప్రాసెసింగ్, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్-అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.

ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్?లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్?కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. "ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్?లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్? (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. దిల్లీ-వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. "ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం" అని పేర్కొన్నారు.

**ఇరుదేశాలకు లాభమే!**


అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా-భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం" అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

**చైనా గుత్తాధిపత్యానికి చెక్?**

హై-టెక్? ఎలక్ట్రానిక్స్?, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్?, రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్?లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్?ను భారత్?-అమెరికాలు కుదుర్చుకున్నాయి.

# నిధుల వేటలో హెచ్ఎండీఏ

**హైదరాబాద్ :** హైదరాబాద్ మహానగరంలో చేపట్టబోయే ప్రతిష్ఠాత్మక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధుల కొరత రాకుండా చూసేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతితో వివిధ విదేశీ బ్యాంకుల నుంచి రుణాలు సేకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ముఖ్యంగా చైనా డెవలప్‌మెంట్ బ్యాంక్, ఇండస్ట్రియల్ అండ్ కమర్షియల్ బ్యాంక్, అలాగే ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ వంటి ఆర్థిక సంస్థలతో సంప్రదింపులు జరుపుతోంది. ఈ ప్రక్రియలో భాగంగా హెచ్ఎండీఏ సీఈఓ రవీందర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి బృందం చైనాలో పర్యటించనుంది. అక్కడ జరుగుతున్న మౌలిక ప్రాజెక్టులను పరిశీలించడంతో పాటు బ్యాంక్ అధికారులతో ఈ బృందం ప్రత్యేకంగా సమావేశం కానుంది. మహానగర పరిధిలో సుమారు రూ.30,000 కోట్ల వ్యయంతో పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. వీటిలో కొన్నింటికి ఇప్పటికే టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయింది. ప్రధాన ప్రాజెక్టులలో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, ఉత్తర తెలంగాణ వైపు ఎలివేటెడ్ కారిడార్లు, ఔటర్ రింగ్ రోడ్డు రావిర్యాల నుండి ఆమన్ గల్ వరకు 'ఫ్యూచర్' సిటీని అనుసంధానిస్తూ నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుద్వేల్ నుంచి మరో రేడియల్ రోడ్డు, ఈసీఐఎల్ నుంచి శీలా లేఅవుట్ వరకు ఎలివేటెడ్ కారిడార్-3 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్టులన్నింటికీ సకాలంలో నిధులు సేకరించేందుకు గాను ఇప్పటికే సీటీబీ (, బ్యాంక్ ఆఫ్ చైనా వంటి సంస్థలతో ప్రాథమిక చర్చలు జరిపినట్లు తెలుస్తోందిసాధారణంగా దేశీయ బ్యాంకుల ద్వారా తీసుకునే




రుణాలపై వడ్డీ రేట్లు 10 శాతానికి పైగానే ఉంటాయి. కానీ, ఏఐఐబీ (ంఎఏః) వంటి అంతర్జాతీయ రుణ సంస్థల్లో కేవలం 4 శాతం వరకే వడ్డీ ఉండటంతో పాటు, రుణం తిరిగి చెల్లించడానికి ఎక్కువ కాలపరిమితి లభిస్తుంది. ఈ ప్రయోజనాల వల్లే హెచ్ఎండీఏ విదేశీ రుణాల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తోంది. గతంలో చైనా బ్యాంకుల నుంచి రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపినప్పటికీ ఆ ఫైల్ ముందుకు సాగలేదు. అయితే ప్రస్తుతం వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, ఏఐఐబీ వంటి మల్టీ లాటరల్ బ్యాంకుల వైపు హెచ్ఎండీఏ మొగ్గు చూపుతోంది. ఏఐఐబీ బ్యాంక్ చైనాకు చెందినదే అయినప్పటికీ, అందులో దాదాపు 100 దేశాలకు సభ్యత్వం ఉన్నందున.. ఈసారి కేంద్ర ప్రభుత్వం నుండి సులువుగా అనుమతులు (పచ్చజెండా) లభించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# హైదరాబాద్‌పై కేటీఆర్ వ్యూహాత్మక గాలం

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికారాన్ని కోల్పోయిన తర్వాత గులాబీ పార్టీ తన తదుపరి ప్రధాన లక్ష్యంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై గురిపెట్టింది. కూకట్‌పల్లిలో జరిగిన పార్టీ శ్రేణుల విస్తృత స్థాయి సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు, ప్రకటించిన హామీలు పూర్తిగా గ్రేటర్ ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా సాగాయి. గత ఎన్నికల్లో హైదరాబాద్ ప్రజలు తమకు అందించిన తిరుగులేని మద్దతును కాపాడుకుంటూనే, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడం ద్వారా నగరంలో పట్టు బిగించాలని బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. హైదరాబాద్ నగర అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పన అత్యంత కీలకం. గత బీఆర్ఎస్ పాలనలో నగరానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించామని గుర్తుచేసిన కేటీఆర్, రాబోయే రోజుల్లో తాము మళ్లీ అధికారంలోకి వస్తే నగరంలోని ప్రతి ఇంటికి 24 గంటల పాటు నిరంతర తాగునీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. మిషన్ భగీరథ ద్వారా ఇప్పటికే ఇంటింటికీ పైప్‌లైన్ కనెక్షన్లు ఇచ్చామని, 24 గంటల నీటి సరఫరా బాధ్యతను స్వయంగా తానే భుజాన వేసుకుంటానని ప్రకటించడం ద్వారా నగర ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన నాటి కరెంటు కోతలు, నీటి కొరతలను ప్రజలకు గుర్తు చేస్తూ నాటికీ, నేటికీ ఉన్న వ్యత్యాసాన్ని విశ్లేషించారు. గడిచిన రెండున్నర ఏళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ నగరానికి ఒక్క రూపాయి కూడా అదనంగా ఖర్చు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసమర్థ ప్రభుత్వంగా అభివర్ణిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన ఫ్లైఓవర్లు, టిమ్స్ ఆసుపత్రుల రిబ్బన్లు కట్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించారు. గడిచిన రెండున్నర సంవత్సరాలలో హైదరాబాద్ లో కాంగ్రెస్



ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా నిర్మించలేదన్నారు. ఒకవేళ ఒక్క ఇల్లయినా నిర్మించినట్లు నిరూపిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని కేటీఆర్ సవాల్ విసిరారు. మహిళలకు 2500 రూపాయల సాయం, పెన్షన్ల పెంపు వంటి అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ ప్రతి వర్గాన్ని మోసం చేసిందని, అందుకే అవగాహన ఉన్న హైదరాబాద్ ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటి రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ పాలన వల్ల పూర్తిగా దెబ్బతిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల ఉపాధి కోల్పోయిన లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు, సెంట్రింగ్ కార్మికులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రాగానే ఈ కార్మికుల కోసం ప్రత్యేక బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తామని ప్రకటించడం ద్వారా నగరంలోని వలస, కార్మిక ఓటు బ్యాంకును తమవైపు తిప్పుకునే వ్యూహాన్ని అమలు చేశారు. గత పదేళ్లలో అభివృద్ధిపైనే పూర్తి ఫోకస్ పెట్టామని, ఈసారి అధికారంలోకి వస్తే కష్టపడిన కార్యకర్తలకు, నేతలకు పూర్తి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు

# తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేత

**భారీగా వేతనాలు పొందే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్డులను పౌరసరఫరాల శాఖ రద్దు**

**హైదరాబాద్ :** తెలంగాణలో ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి తెల్ల రేషన్ కార్డులు పొందిన ప్రభుత్వ, భారీగా వేతనాలు పొందే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కార్డులను పౌరసరఫరాల శాఖ రద్దు చేస్తోంది. రూ. 6 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండి ఐటీ రిటర్న్ దాఖలు చేసేవారిని, పరిమితికి మించి భూమి ఉన్నవారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. అయితే బ్యాంకు రుణాల కోసం తప్పుడు ఆదాయం చూపిన నిజమైన అర్హులకు అన్యాయం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయి విచారణ జరుపుతున్నారు. తెలంగాణలో నిరుపేదలకు అందాల్సిన తెల్ల రేషన్ కార్డులను దుర్వినియోగం చేస్తున్న అనర్హులపై పౌరసరఫరాల శాఖ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తప్పుడు సమాచారంతో కార్డులు పొంది ఇన్నాళ్లూ దర్జాగా రేషన్ బియ్యాన్ని, ఇతర ప్రభుత్వ సదుపాయాలను అనుభవిస్తున్న వారి ఏరివేత ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ తనిఖీల్లోగ్ర్భ్భంతికరమైన విషయాలు వెలుగుచూశాయి. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న కొందరితో పాటు, నెలకు రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షల వరకు భారీ వేతనాలు తీసుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల పేరిట కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఉమ్మడి కుటుంబం నుంచి విడిపోయి ప్రత్యేకంగా కొత్త కార్డులు మంజూరు చేయించుకున్న వారిలో ఈ సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అధికంగా ఉన్నారు. ఇన్నాళ్లూ వీరంతా తమ తల్లిదండ్రుల రేషన్‌కార్డుల్లో సభ్యులుగా కొనసాగడం వల్ల వీరి అసలు వివరాలు, ఆదాయం బహిర్గతం కాలేదు. ప్రస్తుతం డేటా విశ్లేషణ ద్వారా వీరి గుట్టు రట్టవడంతో అలాంటి వారి కార్డులను అధికారులు తొలగిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన తాజా నిబంధనల ప్రకారం.. లబ్ధిదారుల వార్షిక ఆదాయం



రూ. 6 లక్షల కంటే ఎక్కువగా ఉండి, ఆదాయ పన్ను చెల్లిస్తున్న వారి కార్డులను తక్షణమే రద్దు చేస్తున్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో 3.20 ఎకరాల కంటే ఎక్కువ తరి భూమి లేదా 7.20 ఎకరాల కంటే ఎక్కువ కుష్కి భూమి ఉన్న వారి రేషన్ కార్డులను కూడా ఏరివేస్తున్నారు. ప్రభుత్వ విచారణతో ఇన్నాళ్లూ లబ్ధి పొందిన అనర్హులైన కార్డుదారుల్లో ప్రస్తుతం తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అనర్హుల ఏరివేత ప్రక్రియలో నిజమైన పేదలకు, అర్హులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం పంపిన లబ్ధిదారుల ప్రాథమిక జాబితాలో సాంకేతిక పొరపాట్ల వల్ల కొందరు అర్హుల పేర్లు కూడా నమోదయ్యాయి. వార్షిక ఆదాయం రూ. 6 లక్షలుగా తప్పుగా చూపిస్తున్న వారి వివరాలను అధికారులు క్షేత్రస్థాయిలో పునఃపరిశీలిస్తున్నారు. మరికొందరు లబ్ధిదారులు బ్యాంకుల నుంచి వ్యాపార, వ్యక్తిగత రుణాలు పొందటం కోసం ఐటీ రిటర్న్‌లో లేని ఆదాయాన్ని ఉన్నట్లుగా చూపించినట్లు విచారణలో వెల్లడైంది. ఇలాంటి వారికి అధికారులు నేరుగా ఫోన్ చేసి వివరాలు సేకరిస్తున్నారు. లబ్ధిదారులు చెప్పిన సమాధానాలు, వారు సమర్పించిన పత్రాలపై విచారణ అధికారి సంతృప్తి చెందితే వారి కార్డులను యథావిధిగా కొనసాగిస్తున్నారు. అనుమానాస్పద కార్డుల విషయంలో అధికారులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి వారు చెప్పిన సమాచారం వాస్తవమా కాదా అనే అంశాన్ని అన్ని కోణాల్లో ఆరా తీస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నారు.

## తల్లిదండ్రులకు బిగ్ రిలీఫ్..

-మొదటిపేజీ తరువాయి

పరిస్థితుల్లోనూ ఏ ప్రైవేట్ వ్యక్తులకు గానీ, థర్డ్ పార్టీ ఏజెన్సీలకు గానీ, అనధికారిక సంస్థలకు గానీ చేరవేయకూడదని విద్యాశాఖ స్పష్టం చేసింది. ఈ నిబంధనలను ఉల్లంఘించి డేటాను విక్రయించినా, దుర్వినియోగానికి పాల్పడినా చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. రాష్ట్రంలోని అందరు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు జిల్లా విద్యాశాఖాధికారులు (ఐజూా), ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్ ఈ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల డేటాను కేవలం అధికారిక విద్యా సంబంధిత అవసరాలకు, నిబంధనలకు లోబడి మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. డేటా లీకేజీకి పాల్పడే ప్రైవేట్ విద్యాసంస్థలపై, బాధ్యులైన వ్యక్తులపై తక్షణమే క్రమశిక్షణా చర్యలుచ, క్రిమినల్ విచారణ ప్రారంభించనున్నట్లు హెచ్చరించారు. ఇటీవల కాలంలో విద్యార్థుల తల్లిదండ్రుల నంబర్లకు రకరకాల ప్రమోషనల్ కాల్స్, ఫేక్ లోన్ ఆఫర్లు, అపరిచిత మెసేజ్‌లు వస్తూ వేధిస్తుండటంతో.. స్కూళ్లు, కాలేజీల నుంచే ఈ డేటా లీక్ అవుతుందనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖ తీసుకున్న ఈ నిర్ణయం విద్యార్థుల ప్రైవసీకి పెద్ద ఊరటనిస్తుందని చెప్పవచ్చు.

## రూ.వెయ్యి కోట్ల స్కామ్..

## ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు

హైదరాబాద్: రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్డీవో పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే.. తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, నేతలు ఎల్.రమణ, ముఠా గోపాల్‌తో కలిసి హరీశ్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.

అంత ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది?

"పెద్దషాపూర్‌లో 170 ఎకరాలు ప్రభుత్వ భూమి అని ఆర్డీవో స్పష్టంగా హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేశారు. దానికి భిన్నంగా పట్టా భూమిగా పేర్కొంటూ రాత్రికి రాత్రే భూభారతిలో ప్రైవేటు భూమిగా చేర్చారు. ఆర్డీవో ఆదేశాలను ధిక్కరించి ఆర్డర్ ఇచ్చే ధైర్యం తహసీల్దార్‌కు ఎక్కడిది? ప్రైవేటు వ్యక్తులకు భూములను ధారాదత్తం చేస్తే ఆయన్ను కాపాడుతోంది ఎవరు? తహసీల్దార్‌పై గతంలో ఏసీబీ దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదు. దీని వెనుక ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వ్యక్తి ఉన్నారు.

భూభారతిలో ఎంట్రీ జరగాలంటే కలెక్టర్, సీసీఎల్ఏ అనుమతి ఉండాలి. దీని వెనుక ప్రభుత్వ పెద్దలు ఎవరున్నారు? ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా శంషాబాద్‌లో రూ.కోట్ల విలువైన 170 ఎకరాల భూమిని కట్టబెట్టే చేసే ధైర్యం తహసీల్దార్‌కు ఉంటుందా? ఈ వ్యవహారంపై సిట్, సీఐడీ విచారణ జరిపించాలి. తహసీల్దార్‌ను డిస్మిస్ చేయాలి. ఆ భూములను వెంటనే భూభారతిలో నిషేధిత జాబితాలో చేర్చాలి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణ ప్రభుత్వం కొత్త పథకం..

-మొదటిపేజీ తరువాయి

ఉండాలి

-కుటుంబంలో కోరినవారి పేరు మీద పాలసీ

-కుటుంబసభ్యుల అభీష్టం మేరకు యజమాని లేదా కుటుంబసభ్యుల పేర్లపై పాలసీ తీసుకోవచ్చు

-నామినీకి కనీసం 18 ఏళ్లు నిండి ఉండాలి

**జూన్ నుంచి ఇంటింటి సర్వే**


జూన్ నుంచి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారు. అర్హులైనవారి వివరాలను నమోదు చేయనున్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారిని గుర్తించి సర్వే చేపట్టనున్నారు. ఈ సర్వేలో కుటుంబసభ్యుల వివరాలు సేకరించి డిజిటల్ డేటా బేస్ సిద్ధం చేయనున్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలన అధికారులు, మున్సిపల్ వార్డు అధికారులకు సర్వే బాధ్యతలు అప్పగించారు. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా వివరాలను సేకరించనున్నారు. జూన్ 2వ తేదీన పథకం విధివిధానాలు విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి రాజకీయ జోక్యానికి సంబంధం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు.

**10 రోజుల్లోనే అకౌంట్లోకి రూ.5 లక్షలు**

ఈ పథకం కింద పాలసీదారుడు మరణిస్తే కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తారు. కుటుంబ సభ్యులు క్లెయిమ్ చేసుకున్న పది రోజుల్లోనే నామినీ అకౌంట్లో నేరుగా జమ అవుతాయి. ఇందుకోసం బ్యాంకింగ్ చానెళ్లను అనుసంధానించనున్నారు. బీమా క్లెయిమ్ చేసుకునేందుకు కుటుంబసభ్యులు ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా క్లెయిమ్ చేసుకున్న వెంటనే క్లియరెన్స్ ఇచ్చేలా సింగిల్ విండో విధానం పాటించనున్నారు. అయితే బడ్జెట్‌లో ఈ పథకానికి ఇప్పటికే రూ.4 వేల కోట్ల కోటాయింపు జరిగింది. 1.15 కోట్ల కుటుంబాలకు రేషన్ కార్డు ఉండగా.. వీరి తరపున రూ.3,509 వార్షిక ప్రీమియంను ప్రభుత్వం ఒకేసారి ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించనుంది. ఒక్కో కుటుంబానికి రూ.3,509 చొప్పున ప్రీమియం అవుతుందని తెలుస్తోంది.

## జనం ఉక్కిరిబిక్కిరి

-మొదటిపేజీ తరువాయి




ప్రకటించింది. ఇవాళ ఎండ తీవ్రత అధికంగా ఉండే ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మంతో పాటు నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబ్‌బాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. మిగితా అన్ని జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. రేపు ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మంతో పాటు నిజామాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేయగా మిగితా అన్ని జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది వాతావరణశాఖ. ఎల్లుండి ఉమ్మడి ఖమ్మంతో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, వరంగల్, మహబూబ్ బాద్, సూర్యపేట, నల్గొండ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మిగితా అన్ని జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను వాతావరణ శాఖ జారీ చేసింది. మూడు రోజుల తరువాత గరిష్ఠ ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ, రేపు అతి తీవ్రమైన ఎల్లుండి తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. ఇవాళ అతి తీవ్రమైన వడగాల్పులు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వీచే అవకాశం ఉన్నందున, ఈ జిల్లాలకు రెడ్ అలర్ట్‌గా ప్రకటించారు. తీవ్రమైన వడగాల్పులు వీచే కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబ్ బాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది.

గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు : రేపు అతి తీవ్రమైన వడగాల్పులు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో వీచే అవకాశం ఉన్నందున రెడ్ అలర్ట్, తీవ్ర వడగాల్పులు వీచే ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలను జారీ చేసింది. క్యూములోనింబస్ మేఘాల ప్రభావంతో ఇవాళ మధ్య, దక్షిణ తెలంగాణ జిల్లాలతో పాటు కొన్ని పశ్చిమ, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడా ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. గంటకు 50 నుంచి 60 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది.

# ఎల్‌నినో దుష్ప్రభావం చూడనున్నామా!

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ ప్రతికూల మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాతావరణ ప్రతికూల మార్పులతో ఉష్ణోగ్రతలు, కరువుకాటకాలు, అకాల వర్ష వడగండ్లు, అకాల వరదలు, తుపాన్లు, భూతాప ప్రకోపాలు, కార్బన్ ఉద్గారాల ప్రభావం ఎక్కువవుతుంది. తీవ్ర వేడిగాలులు, నీటి ఎద్దడి, సముద్ర మట్టాల పెంపు, మానవాళి ఆహార అభద్రతా కోరల్లో చిక్కడం, పర్యావరణ కాలుష్యం పెరగడం, వలసలు, జీవవైవిధ్యానికి విఘాతం, వర్షపాతాల్లో హెచ్చుతగ్గులు లాంటి దుష్ఫలితాలు సంభవించనున్నాయి. ఈ నేపథ్యంలో వాతావరణప్రతికూల మార్పులను అరికట్టకుంటే ప్రపంచ మానవాళి బతుకులు తీవ్ర సంక్షోభంలో పడటం ఖాయమని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూగోళంపై ఈ ఏడాది అతి బలమైన ఎల్‌నినో ఏర్పడవచ్చనే చేదు విషయాన్ని స్కైమెట్ వాతావరణ సంస్థ నివేదిక బహిర్గతం చేసింది. పసిఫిక్ మహాసముద్రంలో జలాలు సాధారణం కంటే అధికంగా వేడెక్కటాన్ని ఎల్‌నినో అని అంటారు. సాధారణం కంటే 2.5 డిగ్రీల ఎక్కువగా సముద్రనీటి ఉష్ణోగ్రతలు పెరడాన్ని 'సూపర్ ఎల్‌నినో' అని పిలుస్తున్నారు. దీని ప్రభావంతో గాలుల దిశ మారిపోయి ప్రతికూల వాతావరణ మార్పులకు ఆజ్యం పోయవచ్చని అంచనా వేశారు. మే మాసంలో ఏర్పడే ఎల్‌నినో ఆగస్టు నాటికి బలపడి సూపర్ ఎల్‌నినోగా ఏర్పడే అవకాశం ఉన్నదని తెలుస్తున్నది. మనదేశంలో ఈ యేడాది రుతుపవనాలు సాధారణం కంటే తక్కువగా ఉండవచ్చని అంచనా. ఈ ఏడాది జూన్-సెప్టెంబర్ సీజన్‌లో సాధారణం కంటే 6 శాతం (దీర్ఘకాల సగటులో 94 శాతం) వర్షపాతం నమోదు కావచ్చని వెల్లడించింది. ఎల్‌నినో ప్రభావంతో రెండో సీజన్‌లో జూలై-సెప్టెంబర్‌లో రుతుపవనాలు బలహీనపడవచ్చని పేర్కొన్నది. జూన్‌లో సాధారణ వర్షాలు పడినప్పటికీ రెండవ సీజన్‌లో వర్షాలు



బలహీనపడతాయని అంచనా. జూలై, ఆగస్టు, సెప్టెంబర్‌లో తక్కువ వర్షాలు పడతాయని తెలుస్తున్నది. ఈ వేసవిలో వాయవ్య, మధ్య, తూర్పు భారతంలో సాధారణం కంటే అధిక వేడి ఉంటుందని నివేదించింది. రానున్న నాలుగు నెలల కాలంలో రుతుపవన వర్షపాతం సగటున 817 మి.మీ ఉంటుందని అంచనా. దీనివల్ల దేశంలో 30 శాతం కరువు రావచ్చని పేర్కొన్నది. ఇటీవల కాలంలో అకాల వర్షాలు అన్నదాత రోదనలకు ఆజ్యం పోస్తున్నాయి. చాలా ప్రాంతాల్లో చేతికి వచ్చిన పంట నేలపై వాలిపోతున్నది. పండ్ల తోటల్లో కాయలు రాలుతున్నాయి. ఆరుగాలం కష్టపడిన రైతన్న కంట కన్నీటి వరదలు పారుతున్నాయి. అతివృష్టి, అనావృష్టి, అకాల వర్షం, వడగండ్లతో కర్షకులు విలవిల్లాడుతున్నారు. పుండు మీద కారం చల్లినట్లు రానున్న రోజుల్లో సూపర్ ఎల్‌నినో బలపడితే కరువు కరాళనృత్యం చేయవచ్చు. ఆహార అభద్రత రాజ్యమేలవచ్చు. ఇలాంటి వాతావరణ ప్రతికూల మార్పులకు కారణాలను తెలుసుకొని, వాటిని అరికట్టేందుకు తగిన ప్రయత్నాలు చేయాలి.

# బొద్దింకలు నేర్పిన పాఠం

యువతరం గళమెత్తితే, నవతరం శిరసెత్తితే లోకమే మారిపోదా.. చీకటే మాసిపోదా' అన్నాడో కవి. ఇప్పుడు కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆవిర్భావ వికాసాలకు సంబంధించి జరుగుతున్న చర్చ వెనుక ఉన్నది ఈ ఆకాంక్షేనని చెప్పక తప్పదు. దేశం అనేక సమస్యలతో కుతకుత ఉడుకుతున్నది. 'కాక్రోచ్' లేదా బొద్దింక అనే మాట ఆగ్రహ జ్వాలను మండించింది. గూడుకట్టుకున్న నిరసన నిప్పురవ్వలై ఎగిసింది. సైబర్ ప్రపంచంలో సీజేపీ దావానలంలా వ్యాపించింది. బీజేపీకి పోటీ గా సీజేపీ అనే ధ్వని ఇందులో ఉన్నదని గుర్తించాలి. సీజేపీలో చేరికలు మిన్నంటాయి. ఎంతగా అంటే పాలకులు దడుసుకుని. సోషల్ మీడియా అకౌంట్లను నిలిపివేయించేంతగా. ఒకటి మాత్రం నిజం. సీజేపీ ఖాతాలను మూసివేయిస్తుండటం సర్కార్‌లో నెలకొన్న అభద్రతకు నిదర్శనం అని చెప్పక తప్పదు. విద్వేష రాజకీయాలతో అధికారంలోకి వచ్చిన శక్తులు కార్పొరేట్ల కొమ్ముకాస్తూ, దేశ ప్రజలను గాలికి వదిలేశాయనే భావన దేశ ప్రజల్లో విస్తరిస్తున్న సూచన ఇది. ఈ నేపథ్యంలో యువత నిరసనలో మొలకెత్తిన శోధనే బొద్దింకల తిరుగుబాటు రూపంలో బద్దలైందన్నది వాస్తవం. ఈ 'కాక్రోచ్' సందోహం సైబర్ ప్రపంచంలో పుట్టిందే కావచ్చు. కానీ దానికి మూలాలు మన సమాజంలో, మన పరిపాలనలో, ఆంతరంగిక, విదేశాంగ విధానాల్లో ఉన్నాయనేది వాస్తవం. పన్నెండేండ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ హయాంలో ప్రజల బతుకు అథోగతిపాలు కావడం కనిపిస్తున్నది. ప్రధాని మోదీ చెప్పినట్టుగా రైతుల ఆదాయం రెండింతలు కాకపోగా, నానాటికీ తీసికట్టు అయిపోయింది. వ్యవసాయ నల్లచట్టాలను తిప్పికొట్టేందుకు రైతులు మహాపోరాటమే చేయాల్సి వచ్చింది. రూపాయి పతనం అధఃపాతాళానికి చేరుకోవడంతో సామాన్యులు ధరాఘాతానికి విలవిల్లాడుతున్నారు. మహిళలకు, మైనారిటీలకు రక్షణ కరువైంది. అఘాయిత్యాలు చేసినవారిని ప్రభుత్వమే విడిపించి అభాసుపాలవుతుండటం మనం చూస్తున్నాం. బేటీ బచావ్, బేటీ పడావ్ కేవలం నినాదంగా మిగిలిపోయింది. బీజేపీ నేతల సుపుత్రుల అఘాయిత్యాలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవలి పోక్సో కేసు ఉదంతం తెలిసిందే. మోదీ వ్యక్తిపూజ ఆదారంగా, విశ్వగురు టాంటాంలతో పాలకవర్గాలు సాగిస్తున్న ప్రచారార్భాటం విశ్వవేదికలపై బెడిసికొడుతున్నది. అమెరికా-ఇరాన్ యుద్ధం సాక్షిగా భారత్ విదేశాంగ విధానం




తీవ్రమైన ఊగిసలాటకు గురవుతున్నది. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు, ఎన్నికల సంఘం వంటి రాజ్యాంగ వ్యవస్థలు కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలుగా మారుతున్నాయనే విమర్శ తెలిసిందే. మరోవైపు న్యాయవ్యవస్థ ప్రభుత్వ వర్గాల నుంచి తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నది. ఇవేవీ సుపరిపాలనకు సూచనలు కావు. ప్రజల జీవన విధానాలు మెరుగుపర్చే వ్యవహారాలు అసలే కావు. దేశం సమస్యల వలయంలో చిక్కుకుంటే, సర్కార్ లో జవాబుదారీ మృగ్యమైపోయింది. ప్రభు త్వ చర్యలనో, ప్రధాని నాయకత్వ శైలినో ప్రశ్నించటమే దేశద్రోహం అన్నట్టు కేసులు బుసకొడుతున్నాయి. ఈ పరిస్థితులను గమనించిన యువత నిస్పృహలో నుంచి తలెత్తిన సంచలనమే సీజేపీ. అయితే, 'బొద్దింక'ల తిరుగుబాటును తక్ష ణ ప్రతిస్పందనగానే చూడాల్సి ఉంటుంది. ఈ పరిణామాలు పొరుగు దేశాల్లో ప్రజ్వరిల్లిన జెన్-జీ తరహా తిరుగుబాటుకు దారితీస్తుందేమోనని కొందరు అప్పుడే ఊహాపోహలు చేస్తున్నారు. నేపాల్‌లో జెన్-జీ తిరుగుబాటు ప్రభుత్వాన్ని గద్దె దించింది. బంగ్లాదేశ్‌లోనూ జెన్-జీ ఆందోళనే రాజకీయ మార్పులకు దారితీసింది. అటు శ్రీలంకలోనూ జెన్-జీ రాజకీయ ఆటుపోట్లకు దారితీసింది. ఇక్కడా అలాంటి పరిణామాలు తలెత్తవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుం డటానికి ప్రభుత్వం పట్ల ఉన్న తీవ్రమైన ప్రజా వ్యతిరేకతనే కార ణం. అయితే ఇది సైద్ధాంతిక నిబద్ధతతో ఆవిష్కృతమైన పోరాట రూపం కాదు. ఇది మహోధృత రూపం దాల్చి సర్కార్ పీఠాలు కదిలించే స్థాయికి ఇప్పట్లో వస్తుందని అనుకోవటం తొందరపాటు. అయితే దేశంలో కొత్తగాలి కోసం ఆరాటం మొదలైనదన్న మాట వాస్తవం. తమిళనాడులో సినీనటుడు విజయ్ పార్టీ అధికారం హస్తగతం చేసుకోవటం అందుకు ఓ సంకేతం. అయినా, బొద్దింకల తిరుగుబాటు టీకప్పులో తుఫాన్ మాత్రమేనని ప్రభుత్వ అనుకూల వర్గాలు తేలిగ్గా తీసుకుంటున్నాయి. అదే సమయంలో దీన్ని కేంద్రం ఉక్కుపాదాలతో తొక్కిపడేయాలని చూస్తున్నది. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వాలు చేరలేకపోవటం వాస్తవం. అందుకే ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహావేశాలు సైబర్ బొద్దింకల రూపంలో బిలబిలమంటూ బయటకు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈ నిజాన్ని గ్రహించకుంటే చరిత్ర నేర్పే గుణపాఠాలకు సిద్ధం కావాల్సి ఉంటుంది.

# ఉద్యోగుల ఆరోగ్య పథకానికి మార్గదర్శకాలేవీ?

పభుత్వ ఉద్యోగులకు నగదు రహిత వైద్య సదుపాయాలు అందించే నూతన ఆరోగ్య పథకం జూన్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ఉద్యోగులు, పెన్షనర్ల సమగ్ర వివరాలు సేకరించాలని ప్రభుత్వం అన్ని శాఖల అధిపతులు, పెన్షన్ చెల్లింపు అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అందులో సమగ్ర వైద్య చికిత్స నిబంధనలు, 1971లోని పేరా 7లో తెలిపిన విధంగా కుటుంబ వివరాలు, ఉద్యోగిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల వివరాలు అందజేయాలని కోరింది. అయితే, ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలు ఇంకా ఖరారు కాలేదు. కానీ ఈలోగా వివరాలు అడగటంతో ఉద్యోగులు, పెన్షనర్లలో అభద్రత మొదలైంది. స్పష్టమైన మార్గదర్శకాలేవీ లేకుండా ప్రవేశపెడుతున్న క్యాష్‌లెస్ హెల్త్ కార్డుల స్కీమ్ వారిని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిస్థితి దయనీయంగా ఉన్నది. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవటం వల్ల ప్రైవేట్ ఆస్పత్రులు చికిత్స చేయటం లేదు. ప్రభుత్వానికి ఆసుపత్రులపై నియంత్రణ లేనప్పుడు ఈ కొత్త ట్రస్టు మెరుగైన సేవలు అందిస్తుందా? అనేది ఇప్పుడు ఉద్యోగుల్లో అభద్రతా భావం పెంచుతున్నది. ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మినహాయింపు మొత్తానికి ప్రైవేటు రంగంలో ఉత్తమ ఆరోగ్య పాలసీలు ఉన్నాయి. అలాంటప్పుడు ఈ పథకంలో ఉన్న గొప్పతనం ఏమున్నది? ఆరోగ్య కార్డు ఉన్న ప్రతి ఉద్యోగి రెఫరల్ హాస్పిటల్లో చేరినప్పుడు సాధారణ రోగుల మాదిరిగా చికిత్స జరగాలి. అంతేకానీ ఈహెచ్‌ఎస్ రోగి అని వివక్ష ఉండకూడదు. ఉద్యోగి ప్రాణరక్షణే ధ్యేయంగా ఆసుపత్రులు అన్ని రకాల అనారోగ్యాలకు చికిత్స జరిపేలా మార్గదర్శకాలు రూపొందించాలి. భార్యాభర్తలిద్దరూ ఉద్యోగులైతే ఒకరి నుంచి మాత్రమే చందా మినహాయింపు ఉండేలా స్పష్టమైన నిబంధనలు ఉండాలి. భార్యాభర్తల్లో ఇద్దరూ పెన్షనర్లు అయితే ఒకరి పెన్షన్ నుంచి మాత్రమే మినహాయింపు ఉండి, ఇద్దరికీ వైద్య చికిత్స అందించే విధంగా 2013లో ఇచ్చిన ఉత్తర్వులో తెలిపిన వివరణ కూడా ఉండాలి. ఉద్యోగుల వాటా, ప్రభుత్వ వాటాతో కూడిన ఆరోగ్య పథకం నిధుల పారదర్శక నిర్వహణకు చర్యలు వివరంగా రూపొందించాలి. ఎంప్లాయీస్ హెల్త్‌కేర్ ట్రస్టులో ఉద్యోగ సంఘాల నుంచి ఆరుగురు ప్రతినిధులు, పెన్షనర్ల సంఘాల నుంచి ఇద్దరు సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఒకరు ట్రస్టు సీఈవోగా, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, హోమ్, విద్యాశాఖ, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శులు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సభ్యులుగా ఉన్నారు. వీరందరితో కూడిన ట్రస్టు సమావేశం జరిగినా విధివిధానాలు ఇంకా వెల్లడి కాకపోవటంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఉద్యోగి తన సొంత డబ్బును ప్రీమియంగా చెల్లిస్తున్నప్పుడు, గతంలో సౌలభ్యాల కంటే మెరుగైన సేవలు అందాలని కోరుకుంటారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద చికిత్స కోసం అధికారికంగా అంగీకరించిన ఆసుపత్రుల యాజమాన్యాలతో సమావేశం జరిగినట్లు, ప్రభుత్వం నిర్ణయించిన లేదా కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) ప్యాకేజీ ధరలకు చికిత్స చేయటానికి ప్రైవేటు ఆసుపత్రులు అంగీకరించిన వివరాలు వెల్లడించలేదు. అంతేకాదు, హైదరాబాద్ వంటి మహానగరంలో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల్లోని చికిత్స ఖర్చులు, జిల్లాలో ఉన్న ఆసుపత్రుల రేట్లు ఒకేవిధంగా చెల్లిస్తారా? అనేది స్పష్టత ఉండాలి. అంతేకాదు, ఈహెచ్‌ఎస్ ప్యాకేజీ రేట్లు ఎప్పటికప్పుడు సవరించేలా మార్గదర్శకాలు రూపొందించాలి. గతంలో ఈహెచ్‌ఎస్ కార్డులు పనిచేయకపోయినా ఖర్చు చేసిన డబ్బులు మెడికల్ రీయింబర్స్మెంట్ ద్వారా వెనక్కి వచ్చే మార్గం ఉండేది.

## సంపాదకీయం

# రూపాయి పతనం... ఎవరికి భారం...

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత రూపాయి విలువ తీవ్రంగా పతనం అవుతోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఇక రూపాయి పథనం విదేశాల్లో చదువుతున్న లక్షలాది భారతీయ విద్యార్థుల జీవితాలను గణనీయంగా ప్రభావితం చేస్తోంది. 'టూ గుడ్ టు గో' అనే యాప్‌లో ఆఖరి నిమిషంలో దొరికే ఈ ఆహారం కోసం విద్యార్థులుగా తాము స్టోర్లకు పరుగు పెట్టాలని, ఒక్క క్షణం ఆలస్యమైనా మరొకరు దాన్ని సొంతం చేసుకుంటారని మాన్వి కోలి చెబుతోంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఈ ఏడాది మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె, సుమారు మూడు నెలల పాటు ఇలా గడువు ముగియడానికి సిద్ధంగా ఉన్న ఆహారంతోనే కడుపు నింపుకున్నానని చెప్పింది. అప్పుడు డాలర్‌తో రూపాయి విలువ 93 దాటగా, ఇప్పుడు 95 దాటి ఎప్పుడైనా 100 మార్కును తాకొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రూపాయి పతనం విదేశీ విద్యార్థుల జీవితాలను ఎంత కఠినంగా మార్చిందో మాన్వి మాటలు అద్దం పడుతున్నాయిప్రస్తుతం ఒక డాలర్‌కు 95?96 రూపాయలుగా ఉంది. ఇదియూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఫీజు, హాస్టల్, జీవన వ్యయాలను భారీగా పెంచేసింది. డిస్కౌంట్ ఆహారం కొనడం, దూరాలు నడవడం, టాప్?అప్ లోన్లు తీసుకోవడం, కొందరు స్టేషన్లలో శుభ్రతా పనులు చేయడం వంటి చర్యలు సాధారణమవుతున్నాయి.2025లో సుమారు 12 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అయినప్పటికీ, రూపాయి బలహీనత వల్ల ఖర్చులు 5?10 శాతం పెరగడంతో చాలా మంది తమ బడ్జెట్‌ను పునరాలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూఎస్‌లో 40 వేల డాలర్ల సెమిస్టర్ ఫీజు కొన్ని సంవత్సరాల క్రితం 30 లక్షలు రూపాయలు అయితే, ప్రస్తుతం దాదాపు 38 నుంచి 40 లక్షల రూపాయలకు చేరుతోంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఎత్తున ఒత్తిడి తెస్తోంది. చాలా మంది విద్యార్థులు ఎడ్యుకేషన్ లోన్లపై ఆధారపడి చదువుతున్నందున, రూపాయి పతనం రుణ మొత్తాన్ని పెంచుతోంది. సెమిస్టర్?వారీ ఫీజు చెల్లింపుల సమయానికి అసలు లోన్ సరిపోకపోవడంతో టాప్?అప్ లోన్లు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో వడ్డీ భారం కూడా పెరుగుతోంది. జీవన వ్యయాలు (ఆహారం, రవాణా, పుస్తకాలు) కూడా డాలర్/పౌండ్ ఆధారితమైనందున, నెలవారీ ఖర్చులు గణనీయంగా ఎగిస్తున్నాయి.విదేశాల్లో ఉన్న యువతలో చాలా మంది తమ ఖర్చులను తగ్గించుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఎక్స్‌పైరీ డేట్ దగ్గరలో ఉన్న ఆహారాన్ని డిస్కౌంట్ ధరలకు కొనుగోలు చేయడం, యూనివర్సిటీ క్యాంపస్ నుంచి దూరంగా ఉంటూ కాలినడకన వెళ్లడం, పార్ట్?టైమ్ జాబ్స్ (కొన్ని సందర్భాల్లో శుభ్రతా పనులు కూడా) చేయడం సాధారణం అవుతోంది. ఇది వారి చదువు, ఆరోగ్యం, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను మరింత ఎక్కువగా బాధిస్తోంది. తల్లిదండ్రులు ఇంట్లో ఇతర ఖర్చుల మధ్య ఈ భారాన్ని మోయాల్సి వస్తోంది.రూపాయి పతనానికి అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ బలం, విదేశీ ఇన్వెస్టర్ల నమ్మకం, వాణిజ్య లోటు వంటి అనేక కారణాలు ఉన్నాయి. దీని ప్రభావం విదేశీ విద్య మీద మాత్రమే కాక, దేశంలోని దిగుమతులు, ద్రవ్యోల్బణం, సాధారణ ప్రజల జీవన వ్యయం మీద కూడా పడుతోంది.విదేశీ విద్యపై ఆధారపడటం సవాళ్లను ఈ పరిస్థితి ఎత్తి చూపుతోంది. ఒకవైపు ప్రపంచ స్థాయి విద్య కోసం వెళ్తున్న యువత, మరోవైపు ఆర్థిక అస్థిరత వల్ల కలిగే కష్టాలు. ఇది దేశానికి పెద్ద సవాల్.రూపాయి పతనం ఒక ఆర్థిక సూచిక మాత్రమే కాదు. విదేశీ విద్య అనగానే అందరూ ఊహించుకునే రంగుల ప్రపంచానికి, వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. రూపాయి విలువ పడిపోతుండటంతో భారతీయ విద్యార్థులు కనీస అవసరాల కోసం తీవ్రంగా బడ్జెట్ వేసుకోవాల్సి వస్తోంది. పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్ క్లీనింగ్ వంటి పనులు చేయడం, రోజుకు ఒక్కపూట భోజనంతో సరిపెట్టుకోవడం, కొన్నిసార్లు పస్తులుండటం వంటివి సాధారణమయ్యాయి. డిస్కౌంట్లు, రేషన్ సరుకులు, కిరాణా బిల్లులను జాగ్రత్తగా పంచుకోవడం వారి దైనందిన జీవితంలో భాగమైంది. ప్రజా రవాణా, ఖరీదైన క్యాబ్ రైడ్‌లకు బదులుగా కిలోమీటర్ల కొద్దీ నడవడం పరిపాటిగా మారింది"విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ సంపన్న కుటుంబం నుంచి రారు. స్కాలర్‌షిప్‌లపై వచ్చేవారు, తల్లిదండ్రులు ఇళ్లు తాకట్టు పెట్టి చదివించే మధ్యతరగతి కుటుంబాల వారే ఎక్కువ" అని మహారాష్ట్రకు చెందిన మాన్వి వివరించారు. ఎడ్యుకేషన్ లోన్ తీసుకుని చదివిన ఆమె, బడ్జెట్ వేసుకునేటప్పుడు రూపాయి విలువ మార్పును పరిగణనలోకి తీసుకోకపోవడం పెద్ద తప్పని అన్నారు. "నేను భారత్ విడిచి వెళ్లినప్పుడు డాలర్ విలువ రూ. 85 ఉంటే, తిరిగి వచ్చేసరికి రూ. 93కి చేరింది" అని ఆమె తెలిపారురూపాయి పతనం విద్యార్థులపై రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. మొదటిది, ట్యూషన్ ఫీజులు, నివాస ఖర్చులు రూపాయిలలో పెరిగిపోవడం. రెండోది, భారత్‌లో తీసుకున్న విద్యా రుణాలు సరిపోకపోవడం. చాలా విదేశీ యూనివర్సిటీలు సెమిస్టర్ల వారీగా ఫీజులు వసూలు చేస్తాయి. రూపాయి విలువ పడిపోవడంతో, తర్వాతి సెమిస్టర్లకు కట్టాల్సిన ఫీజుకు పాత లోన్ సరిపోవడం లేదు. దీంతో కుటుంబాలు అదనపు భారాన్ని మోయలేక 'టాప్-అప్ లోన్లు' తీసుకోవాల్సి వస్తోంది.ఇది వేలాది యువతల కలలు, కుటుంబాల త్యాగాలు, దేశ భవిష్యత్తుపై పడుతున్న ఒత్తిడి. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు కేవలం వ్యక్తులు కాదు వారు దేశ మేధా సంపద. వారి కష్టాలను తగ్గించడం, దేశీయ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర విధానాలు రూపొందించడం ద్వారా మాత్రమే ఈ సవాలును అవకాశంగా మార్చుకోవచ్చు.ఈ ఆర్థిక ఒత్తిడి విద్యార్థుల చదువుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ అనీషా గుప్తా అన్నారు. "పూట గడవడమే కష్టంగా ఉన్నప్పుడు, చదువుపై ఎలా దృష్టి పెట్టగలరు? నిరంతరం ఖర్చుల గురించి ఆలోచిస్తూ ఒత్తిడికి గురైతే, అకడమిక్‌గా రాణించడం అసాధ్యం" అని ఆమె స్పష్టం చేశారు. ఒకే గదిలో నలుగురైదుగురు సర్దుకుపోవడం, భోజనం మానేయడం వంటివి పాశ్చాత్య దేశాల్లోని వారికి షాకింగ్‌గా ఉంటాయని, కానీ ఇక్కడ ఇదే వాస్తవమని ఆమె తెలిపారు.డాలర్‌కు రూపాయి విలువ 100కు చేరువ కావడం కేవలం ఆర్థిక గణాంకం కాదు. ఇది విదేశాల్లోని లక్షలాది మంది భారతీయ విద్యార్థుల ఆకలిని, వారి కుటుంబాల ఆందోళనను, వారి భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. మెరుగైన భవిష్యత్తు కోసం దేశం విడిచి వెళ్లిన వారి కలలను కరెన్సీ కష్టాలు కబలిస్తున్నాయి.

# నిరంతర విద్యుత్ అందించడమే లక్ష్యం..





విద్యుత్ వినియోగానికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు పెంచుతున్నాం..
టీజీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ నరసింహులు

**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)** విద్యుత్ సరఫరాకు లో-ఓల్టేజ్ సమస్యలు లేకుండా, నాణ్యమైన,నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా సంస్థ పనిచేస్తోందని టిఎస్ఎస్పిడిసిఎల్ డైరెక్టర్ (ఆపరేషన్)నరసింహులు అన్నారు.మంగళవారం రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ సబ్ స్టేషన్ లో డివిజనల్ ఇంజనీర్ పి.రత్నాకర్ రావు ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉన్న విద్యుత్తు సామర్థ్యం పెంచిన పిటిఆర్ ను ఎస్ఈ శ్రీరమ్మోహన్,సిజిఎం పాండ్యానాయక్,లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నరసింహులు మాట్లాడుతూ...రూ.2.10 కోట్లతో సబ్ స్టేషన్ లో ప్రస్తుతం ఉన్న పీటీఆర్-సామర్థ్యాన్ని 12.5 ఎంవిఏ నుండి 16ఎంబీఏకు పెంచడం జరిగిందన్నారు.పెరుగుతున్న లోడ్ డిమాండ్ను తీర్చుడానికి విద్యుత్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా గగన్పహాడ్ 33/11 కె.వి సబ్‌స్టేషన్‌లోని పవర్ ట్రాన్స్‌ఫార్మర్ (పీటీర్)సామర్థ్యాన్ని12.5 ఎంవిఏ నుండి 16ఎంవిఏకు పెంచడం జరిగింది. ఈ నవీకరించిన ట్రాన్స్‌ఫార్మర్,మెట్రో మాల్ గగన్‌పహాడ్ విల్, ఎస్.సి. కాలనీ,కయ్యూమ్ వెంచర్,కరాచీ బేకరీ,గోశాల,పుకత్‌నగర్, ఇండస్ట్రియల్ ఏరియా,ఆర్ఈసి, బడ్‌వెల్ రైల్వే స్టేషన్,పరివార్ ధాబా,ప్రెస్టీజ్,డైమండ్ కాంటా ప్రాంతాలలోని వినియోగదారులకు స్థిరమైన, నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందిస్తుంది. అంతేకాకుండా,ముఖ్యంగా వేసవి కాలంలో ఓవర్‌లోడ్ పరిస్థితులను మరియు విద్యుత్ అంతరాయాలను తగ్గించడంలో సహాయపడుతుంది.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డిఇ(లైన్స్)చంద్రశేఖర్, డిఈ(టిఆర్ఇ)టి.భాస్కర్ రావు,ఇతర అధికారులు,సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా సమావేశం..

ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు,తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి

అధిక సంఖ్యలో హాజరైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యమకారులు.

**ఖమ్మం,మే26(సూర్యరేఖ)**తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి రడం సురేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్.పిడమర్తి రవి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని,అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించామన్నారు .తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో లో ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలం ఇస్తాం అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయడం కోసం ఒక కమిటీని నియమించిందన్నారు.ఈ కమిటీ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు న్యాయం చేసేలా మనం అందరం ఒక ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు.జూన్ 21వ తేదీన హైదరాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల సమ్మేళనం భారీ ఎత్తున ఏర్పాటు చేశామన్నారు.తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉద్యమకారులందరూ తప్పకుండా స్వచ్ఛందంగా తరలి రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కేవీ కృష్ణారావు మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితంగానే సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ప్రకటన చేసిందన్నారు.ఆ కృతజ్ఞతతోనే నేడు తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి ఓటేసి తెలంగాణలో పట్టం కట్టారన్నారు. ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో




తెలంగాణ సీనియర్ ఉద్యమకారులు డోకుపర్తి సుబ్బారావు,పగడాల నరేందర్,పొనుగోటి సంపత్,నందిగామ రాజ్ కుమార్,లింగనబోయిన సతీష్,చీకటి కార్తీక్,పమ్మి రవి,పాలకుర్తి కృష్ణ,బత్తిని మధుగౌడ్,భూక్యా నాగేశ్వరరావు,కోడిరెక్క ఉమాశంకర్,బొబ్బిల్ల భరత్ చంద్ర,దరిపల్లి వీరబాబు,చౌహన్,1969 ఉద్యమకారులు ఎండీ ఖాసీం,రమాదేవి,బొడ్డు గ్లోరీ, కొరివి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 20ఏళ్ల సేవ పూర్తి చేసిన108 ఉద్యోగులకు ఘన సన్మానం..

మహబూబాబాద్ జిల్లాలో జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం..






**మరిపెడ,మే26(సూర్యరేఖ)**మహబూ బాబాద్ జిల్లాలో 108అత్యవసర సేవల్లో 20సంవత్సరాల సేవ పూర్తి చేసుకున్న ఉద్యోగులను మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్ర మం జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 20 ఏళ్లుగా నిరంతరాయ ంగా ప్రజలకు సేవలందిస్తున్న ఈఎంటీలు దాసరి వెంకన్న,అనుముల రమణ,పైలెట్స్ పప్పుల వెంకన్న,చాపల శివప్రసాద్, ఎస్కే ఫక్రుద్దీన్,లను జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ప్రత్యేకంగా అభినందించి శాలువాలు కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ మాట్లాడుతూ...అత్యవసర పరిస్థితుల్లో 108సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ అనేక మంది ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు.రెండు దశాబ్దాల పాటు సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు.అనంతరం సన్మానిత ఉద్యోగులు మాట్లాడుతూ...ప్రజాసేవే తమ లక్ష్యమని,భవిష్యత్తులో కూడా ఇదే నిబద్ధతతో సేవలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో 108 సిబ్బంది,అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా



**బెల్లంపల్లి,మే26(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళ వారం వార్షిక తనిఖీలలో భాగంగా తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిశీలించారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న సీపీకి అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆర్మ్ రిజర్వ్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు.స్టేషన్ పరిసరాలు,రిసెప్షన్, రికార్డుల నిర్వహణ,రౌడీషీటర్లు,అనుమానితుల వివరాలు,పెండింగ్ కేసుల పురోగతిని సీపీ పరిశీలించారు.అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గంజాయి నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ,ప్రజలకు మెరుగైన సేవలందింపుపై చర్చించారు.ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడంతో పాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో గౌరవంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.బాధితుల సమస్యలను అర్థం చేసుకుని వెంటనే స్పందించాలని ఆదేశించారు.జీరో ఎఫ్ఐఆర్‌తో పాటు ఆన్ దిస్పాట్ ఎఫ్ఐఆర్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని, అనేక కేసుల్లో సంఘటన స్థలానికే వెళ్లి ఫిర్యాదులు స్వీకరించి కేసులు నమోదు చేస్తున్నామని సీపీ తెలిపారు.హైవే ప్రాంతాలు,అభివృద్ధి చెందుతున్న బస్తీల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ,క్రమశిక్షణ,పరిశుభ్రత,నేర కేసుల దర్యాప్తులో సిబ్బంది పనితీరు సంతృప్తికరంగా ఉందని సీపీ అభినందించారు. ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ ఎ.భాస్కర్, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్,బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్,తాళ్ల గురిజాల ఎస్ఐ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు..న్యూప్రతాప్ ల్యాబ్,డిజిటల్ ఎక్సరే,కల్లూరు ఉచితంగ మజ్జిగ పంపిణీ

**ఖమ్మం,మే26(సూర్యరేఖ)**



న్యూప్రతాప్ ల్యాబ్,డిజిటల్ ఎక్సరే, కల్లూరు) మున్సిపాలిటీ 18వ వార్డ్ కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ చేపట్టారు.వేసవి సెలవులు కావటం తో ప్రయాణా లు చేస్తున్న వృద్ధులు, చిన్నారులకు వేసవి తాపం నుండి ఉపశమనం అందించటానికి కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు,ఆర్టీసీ సిబ్బందికి,వృద్ధులకు, చిన్నారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఉచిత మజ్జిగ పంపిణీ కౌన్సిలర్ దాత పెడకంటి. రామకృష్ణ,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

## లింగాపూర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం..

25 లీటర్ల గుడుంబా స్వాధీనం,1200 లీటర్ల బెల్లం వాష్ ధ్వంసం





**బెల్లంపల్లి,మే26(సూర్యరేఖ)** బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని లింగాపూర్ గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి అక్రమ గుడుంబా తయారీ, విక్రయాలపై చర్యలు చేపట్టారు. బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్,తాళ్లగురిజాల ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భుక్యా రంజిత్ వద్ద నుంచి 20లీటర్లు,బానోత్ వాగేష్ వద్ద నుంచి 5లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.అలాగే సుమారు 1200 లీటర్ల బెల్లం వాష్‌ను ధ్వంసం చేశారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాహనాల తనిఖీలు నిర్వహించి 30 మోటార్‌సైకిళ్లు,5 ఆటోలు,4ట్రాలీల పత్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సీఐ హనుక్ మాట్లాడుతూ...అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయం చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదేవిధంగా సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు,ట్రాఫిక్ నిబంధనలు,హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి టూటౌన్ ఎస్ఐ కిరణ్‌తో పాటు బెల్లంపల్లి రూరల్ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్,మే26(సూర్యరేఖ)** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ కి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... “తెలంగాణ కాంగ్రెస్‌ను ప్రజల పార్టీగా నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న మహేష్ గౌడ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.రేవంత్ నాయకత్వంలో మహేష్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది.మహేష్ కుమార్ గౌడ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను” అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మున్సిపల్ స్టేడియం అభివృద్ధికి రూ.80 లక్షలకు పైగా నిధులు మంజూరు..





పరమేశ్వర్ రెడ్డి కృషితోనే అభివృద్ధి పనులు..

ఇర్షాద్ ఖాన్

**ఉప్పల్,మే26(సూర్యరేఖ)**బీరప్పగడ్డ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఉప్పల్ మున్సిపల్ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలలో ఉన్న సమస్యలను ప్రజల తరపున ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన విషయం తెలిసిందే.ప్రజలు, యువత మరియు క్రీడాకారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై స్పందించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి స్టేడియం అభివృద్ధి కోసం కృషి చేయగా,మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియం అభివృద్ధి పనుల కోసం రూ.80 లక్షలకు పైగా నిధులను మంజూరు చేయడం ఎంతో సంతోషకరమని ఇర్షాద్ ఖాన్ తెలిపారు.ప్రస్తుతం పనులు వేగంగా ప్రారంభమయ్యాయని చెప్పారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ రాధికాగుప్తాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ,ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించడం అభినందనీయమని పేర్కొన్నారు.అలాగే పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రతి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని,ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ప్రజలు పేర్కొన్నారు."ప్రజలు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరించడం మా బాధ్యత.ప్రజల అభివృద్ధి,యువత భవిష్యత్తు, క్రీడాకారుల సౌకర్యాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుంది.పరమేశ్వర్ రెడ్డి నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం"అని ఇర్షాద్ ఖాన్ పేర్కొన్నారు.

# జిహెచ్ఎంసి కార్మికుల డిమాండ్ల సాధనకై జూన్ 8న ఎంఎంసి తార్నాక ప్రధాన కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి.







ఉప్పల్ సిఐటియు కార్యదర్శి జే.వెంకన్న పిలుపు

**ఉప్పల్,మే26(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి కార్మికులను పర్మనెంట్ చేయాలని,కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జూన్ 8న మల్కాజిరి మున్సిపల్ కార్పొరేషన్ తార్నాక హెడ్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే.వెంకన్న,సిఐటియు సీనియర్ నాయకులు రాజు,లు ఉప్పల్ కళ్యాణిపురి ప్రాంతంలో జిహెచ్ఎంసి కార్మికులతో సమావేశం నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జూన్ 8న జరిగే మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్ కోడ్ల అమలును వ్యతిరేకించాలని,మున్సిపల్ కార్మికులందరిని పర్మినేంట్ చేయాలని, కనీసవేతనం రూ.26వేలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మూడు కార్పొరేషన్లలో పని చేస్తున్న కార్మికులందరికి జిహెచ్ఎంసిలో చెల్లిస్తున్న వేతనాలను తక్షణమే చెల్లించాలి.ప్రమాదాల్లో మరణించిన మున్సిపల్ కార్మికులకు రూ.25లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని విజ్ఞప్తి చేశారు.60 సం॥రాల వయస్సు పైబడిన కార్మికులను తొలగిస్తే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించి రిటైర్మెంట్ బెన్ఫిట్ రూ.10 లక్షలు,వారసులు లేని వారికి రూ.16లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు రూ.30వేలు మట్టి ఖర్చులు ఇవ్వాలని,ఆదివారాలు,పండుగ సెలవులు వారాంతపు సెలవులు,8గంటల పని దినాన్ని అమలు చేయాలని,మూడు కార్పొరేషన్ల పరిధిలోని ఎస్.ఎ.ఎఫ్.ఎ.లకు, జవాన్లకు వర్క్ ఇనిస్పెక్టర్లకు ప్రమోషన్లు కల్పించాలి,మున్సిపల్ కార్మికులందరికీ మొదటి ప్రాధాన్యతనిచ్చి డబుల్ బెడ్రూం,ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి, బయోమెట్రిక్ అటెండెన్స్ విధానంలో మార్పులు చేయాలి,పని ప్రదేశాల వద్దనే వనైం హజరు తీసుకోవాలని అనే డిమాండ్లను అమలు చేయాలని ధర్నా కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వారు వెల్లడించారు.

## ఉప్పల్ రెడ్డి-కాపు స్మశాన వాటిక గత సంరక్షణ కమిటీ శిలాఫలకం తొలగించడం హేయమైన చర్య..

రెడ్డి,కాపు స్మశాన వాటిక సంరక్షణ కమిటీ మాజీ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి






**ఉప్పల్,మే26(సూర్యరేఖ)** ఉప్పల్ రెడ్డి,కాపు స్మశాన వాటిక గత సంరక్షణ కమిటీ శిలాఫలకాన్ని తొలగించడం పట్ల మాజీ రెడ్డి కాపు స్మశాన వాటిక సంరక్షణ కమిటీ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉప్పల్ రెడ్డి-మున్నూరు కాపు స్మశాన వాటిక అభివృద్ధి కొరకు 2019వ సంవత్సరంలో పాలకమండలి సంరక్షణ కమిటీగా ఏర్పడిన సభ్యులు 2021వ సంవత్సరంలో ప్రభుత్వ హక్కులతో రిజిస్ట్రేషన్ చేయించి అప్పటి మంత్రి, ఎమ్మెల్యే చుట్టూ తిరిగి కాళ్లు పట్టుకొని ప్రభుత్వ నిధులు రాబట్టి,దాతల ఇళ్ల చుట్టూ తిరిగి వారిని మెప్పించి ఒప్పించి వారి సహకారంతో,నిత్యం పర్యవేక్షణలో పలు డెవలప్ అయిన ఫతుల్లా గూడ ముక్తిఘాట్ లాంటి స్మశాన వాటికలను సందర్శించి, అధికారుల సూచనలు తీసుకొని స్మశాన వాటికను నూతన హంగులతో అభివృద్ధి చేసిన విషయం కమిటీ సభ్యులందరికీ తెలిసిందేనని తెలిపారు. అభివృద్ధిని కొంతమంది కళ్ళు చూడలేక ఒక వ్యక్తికి పేరు వస్తుందని,అక్కసుతో రాజకీయ పోద్బలంతో పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.నూతన కమిటీ ఏర్పడిన తర్వాత ఎవ్వరైనా అభివృద్ధి పనుల పైన దృష్టి పెట్టి అభివృద్ధిని కొనసాగించే ప్రయత్నం చేయాలి కాని ఎదుటి వ్యక్తుల పైన అసహనంతో శిలాఫలకం తొలగిస్తే ప్రజలు విశ్వసించరు అనే విషయం గమనించాలని గుర్తు చేశారు.దీనిపై ప్రస్తుత పాలకమండలి అధ్యక్ష,కార్యదర్శులు మేకల హనుమంత రెడ్డి,గిరి రామకృష్ణ ఏ కారణాలతో, ఎవరి మెప్పు కోసం శిలాఫలకం తొలగించారో సమాధానం తెలపాలని డిమాండ్ చేశారు.ఇది ఏ ఒక్కరి భూమి కాదు,ఏ ఒక్కరి సొంతం కాదు ఇది ఒక సొసైటీది అలాంటిది శిలాఫలకం తొలగించే హక్కు మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు.ఇది ముమ్మాటికి అక్రమం,దౌర్జన్యం ఇలాంటి దుశ్చర్యలు భవిష్యత్తులో సొసైటీకి మంచి పరిణామం కాదని స్పష్టం చేశారు. కావున తొలగించిన శిలాఫలకాన్ని యధావిధిగా ఏర్పాటు చేసి గౌరవాన్ని మనం కాపాడుకోవాలని మేకల మధుసూదన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఫేక్ సందేశాలతో ఇందిరమ్మ లబ్ధిదారుల్లో ఆందోళన..

లబ్ధిదారుల వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్లకు ఎలా చేరాయి.?

సమగ్ర దర్యాప్తు చేపట్టాలని ప్రజల డిమాండ్


BV-PMAYUM-G

Yesterday • 2:58 PM

प्रिय H

आपका खाता 00
(IFSC UBIN0800686), आधार ************5344 से लिंक है, जिसमें पीएमएवाई-यू 2.0 के अंतर्गत मकान निर्माण हेतु ₹1,00,000 की राशि जमा की गई है। कृपया इस राशि का उपयोग केवल मकान निर्माण के लिए करें तथा अगली किस्त प्राप्त करने हेतु कार्य तुरंत प्रारंभ करें। यदि राशि आपके खाते में जमा नहीं हुई है, तो {011-23060484} पर संपर्क करें या संबंधित यूएलबी BELLAMPALLI से संपर्क करें।
–MoHUA

2:58 PM

**బెల్లంపల్లి,మే26(సూర్యరేఖ)**ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులను లక్ష్యంగా చేసుకుని ఫేక్ మొబైల్ సందేశాలు పంపుతున్న ఘటనలు వెలుగులోకి రావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది."మీ ఖాతాలో ఇంటి నిర్మాణం కోసం రూ.1లక్ష జమైంది .డబ్బులు జమ కాకపోతే ఈ నంబర్‌కు సంప్రదించండి"అంటూ కొందరు లబ్ధిదారులకు సందేశాలు అందాయి. ఈ సందేశాలను నమ్మిన పలువురు లబ్ధిదారులు బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాలను పరిశీలించగా ఎలాంటి నగదు జమ కాలేదని తేలింది. అనంతరం సంబంధిత అధికారులను సంప్రదించగా,అవి ప్రభుత్వ శాఖల నుంచి పంపిన సందేశాలు కాదని, పూర్తిగా ఫేక్ మెసేజ్‌లని అధికారులు స్పష్టం చేసినట్లు లబ్ధిదారులు తెలిపారు.అయితే ఈ వ్యవహారంలో మరింత ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమిటంటే, ఫేక్ సందేశాల్లో లబ్ధిదారుల పేర్లు,బ్యాంకు ఖాతా నంబర్ల చివరి అంకెలు,ఇతర వ్యక్తిగత వివరాలు సరిగ్గా ఉండటం.దీంతో ఈ వివరాలు సైబర్ నేరగాళ్లకు ఎలా చేరాయి.? ఎక్కడైనా డేటా లీక్ జరిగిందా.?అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ఈ ఘటనపై సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి,ఫేక్ సందేశాలు పంపుతున్న వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయాలని, వ్యక్తిగత సమాచారం లీక్ అయినట్లయితే బాధ్యులపై కూడా చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.ప్రజలు తెలియని నంబర్ల నుంచి వచ్చే సందేశాలను నమ్మకుండా, డబ్బులు జమయ్యాయా లేదా అనే విషయాన్ని నేరుగా బ్యాంకు లేదా సంబంధిత అధికారుల ద్వారా మాత్రమే నిర్ధారించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.ప్రస్తుతం ఈ ఫేక్ సందేశాల వ్యవహారం బెల్లంపల్లి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.


## దళిత సంస్థలపై రౌండ్ టేబుల్ సమావేశం..




**రామయంపేట,మే26(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి జిల్లాలో ఆయా సంఘాల బాధ్యులు హాజరై బాధితుల సమస్యలను విని సంబంధిత పత్రాలను పరిశీలించడం జరిగింది.ఈ మేరకు బాధితులు వారికున్న సమస్యలతో పాటు దరఖాస్తు ఫారాలు సంబంధిత రికార్డులను దళిత సంఘాలకు పెద్దలకు అప్పగిస్తూ సమస్యల పరిష్కార దిశగా న్యాయం చేయాలని కోరారు.ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ...బాధిత దరఖాస్తులలో భూమి,హాస్పిటల్, గ్రామపంచాయతీ ప్రైవేటు,ప్లాట్ల సమస్యలు రాగా ఈ సమస్యల పరిష్కారానికి దళిత సంఘాల జేఏసీగా అందరం కలిసికట్టుగా ఉండి సమస్యల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం పనిచేసి బాధితులు ఆదుకుంటామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘాల బాధ్యులు పాతూరి రాజు,దుబాసి సంజీవ్, ఉషన్నగారి మురళి,మాసాయిపేట మల్లేశం,శ్యామల అశోక్,లద్ద నర్సింలు,దండోల్ల సామెల్,సిద్ధ రాములు తదితర బాధితులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుకఎల్లమ్మతల్లి కళ్యాణ మహోత్సవం..





**నిజాంపేట,మే26(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందగోకులం గ్రామంలో మంగళవారం గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీరేణుకఎల్లమ్మ జమదగ్ని మహామునిల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి గౌడ కులస్తులే కాకుండా ఇతర గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎల్లమ్మతల్లి కృపకు పాత్రులు అయ్యారు.అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు మాజీ సర్పంచ్ బుర్ర బాల్ నరసవ్వ,బుర్ర సంతోష్ గౌడ్, రంజిత్ గౌడ్,రామస్వామిగౌడ్,సంతోష్ గౌడ్,ఎల్లాగౌడ్, మల్లేష్ గౌడ్,భాస్కర్ గౌడ్,తదితరులు ఉన్నారు.

## ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్ల కేటాయింపు..



**మందమర్రి,మే26(సూర్యరేఖ)** మందమర్రి ఏరియాకు చెందిన ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపునకు సంబంధించి మంగళవారం స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్‌లో కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సీనియారిటీ ఆధారంగా పారదర్శకంగా ఈ ప్రక్రియ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 90క్వార్టర్లు అందుబాటులో ఉండగా,వాటి కోసం 123మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు సీనియారిటీ జాబితాను పరిశీలించి కౌన్సెలింగ్ నిర్వహించగా, 15మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు వెల్లడించారు. ఉద్యోగులకు సమాన అవకాశాలు కల్పించే ఉద్దేశంతో కేటాయింపు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్,మేనేజ్మెంట్ ట్రైనీ(సివిల్) ఆర్.వీణ,ఆఫీస్ సూపరింటెండెంట్ రాజలింగు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలుశిక్ష..

**రూ.50వేలు జరిమానా విధించిన ఫాస్ట్ ట్రాక్ కోర్టు**



**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన పోక్సో కేసులో న్యాయస్థానం చరిత్రాత్మక తీర్పు వెలువరించింది.నిందితుడికి 20సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ రాజేంద్రనగర్ లోని ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. కేసు వివరాల్లోకి వెళితే...నిందితుడు చిలుకూరు సందీప్ కుమార్ అలియాస్ శ్యామ్ చేసిన ఘోరానికి వ్యతిరేకంగా పోలీసులు పక్కా ఆధారాలతో కేసు నమోదు చేశారు.విచారణ జరిపిన ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ జడ్జి కోర్టు..నిందితుడిని దోషిగా తేల్చింది. ఐపీసీ సెక్షన్ 376 ఏబితో పాటు,పోక్సో చట్టం సెక్షన్ 6 ఆర్/డబ్ల్యూ5(ఎం)కింద నేరం నిరూపితం కావడంతో..20 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా కూడా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అటు జైలు శిక్షతో పాటు బాధితురాలికి అండగా నిలిచేలా కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. బాధితురాలికి మూడు లక్షల రూపాయల నష్టపరిహారం మంజూరు చేయాలని స్పష్టం చేసింది. రాజేంద్రనగర్ పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు జరిపి,ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణను వేగంగా పూర్తి చేయించడంతో..బాధితురాలికి త్వరితగతిన న్యాయం చేకూరినట్లు అయ్యింది.

## పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా..

**చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు ముమ్మరం..**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**




**మందమర్రి,మే26(సూర్యరేఖ)** బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు.మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక చెక్‌పోస్ట్‌ను ఆయన మంగళవారం డిసిపి భాస్కర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్ద నిర్వహిస్తున్న తనిఖీల విధానాన్ని సీపీ పరిశీలించి సిబ్బందికి పలు ఆదేశాలు జారీ చేశారు.పశువులను తరలించే ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా తనిఖీ చేయాలని,డ్రైవర్లు కలిగి ఉన్న అనుమతి పత్రాలు, రవాణా ధృవపత్రాలను పరిశీలించాలని సూచించారు.వాహనాల వివరాలు,పశువుల సంఖ్య, రవాణా గమ్యం వంటి అంశాలను ప్రత్యేక రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు.అక్రమ రవాణాపై ఎలాంటి సమాచారం వచ్చినా వెంటనే స్పందించాలని,అనుమానాస్పద వాహనాలపై నిరంతర నిఘా కొనసాగించాలని సిబ్బందికి తెలిపారు.అవసరమైతే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.పండుగ సమయంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టినట్లు సీపీ వెల్లడించారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరించి అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే సమాచారం అందించాలని కోరారు.


## సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు..

**స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి అవకాశం..**

**మందమర్రి,మే26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మందమర్రి ఏరియా ఆధ్వర్యంలో జూన్ 2న ఘనంగా వేడుకలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలతో వేడుకలను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించనున్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులు, కార్మికులు,ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది.అదేవిధంగా సింగరేణి హైస్కూల్ గ్రౌండ్స్‌లో నిర్వహించే వేడుకల్లో ఫుడ్ స్టాల్స్,ఇతర ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.మే 28నుండి 30వ తేదీ వరకు మందమర్రి జీఎం కార్యాలయంలో స్టాల్ వివరాలను నమోదు చేసుకుని టోకెన్లు పొందవచ్చని పేర్కొన్నారు.స్టాల్స్‌కు సంబంధించిన పూర్తి వివరాల కోసం 7013359316,8688150431 నంబర్లను సంప్రదించాలని అధికారులు సూచించారు.

## విద్యార్థులపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలి..

**జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య**



**మంచిర్యాల,మే26(సూర్యరేఖ)** విద్యార్థులు,యువతపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నిరోధించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి భాస్కర్ తో కలిసి మాదకద్రవ్యాల నియంత్రణపై త్రైమాసిక సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...మాదకద్రవ్యాల ఉత్పత్తి,రవాణా, విక్రయం, వినియోగాన్ని నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను ర్యాలీలు,వ్యాసరచన,చిత్రలేఖనం ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా,మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని తెలిపారు.మాదకద్రవ్యాలు నియంత్రించడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని,విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో గంజాయి సాగు చేయకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలు,కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తెలిపారు.చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి,సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు.మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా డి.సి.పి. మాట్లాడుతూ...మాదకద్రవ్యాల తరలింపు పై ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి నిరోధించడం జరుగుతుందని,ఎక్కడైనా మత్తుపదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100లో సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్, విద్య, సంక్షేమ,వైద్య ఆరోగ్య,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రాంతంలో సంస్కృత భాషను అభివృద్ధి చేయాలి..

**సంస్కృత భారతి తెలంగాణ అధ్యక్షులు ఋగ్వేద మూపి నరేంద్ర కాప్రే,ప్రధాన కార్యదర్శి ఉమేష్ త్రివేది**




**ఉప్పల్,మే26(సూర్యరేఖ)** తెలంగాణ ప్రాంతంలో సంస్కృత భాషను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత అందరి పై ఉందని సంస్కృత భారతి తెలంగాణ అధ్యక్షులు రుగ్వేద మూపీ నరేంద్రకాప్రే,ప్రధాన కార్యదర్శి ఉమేష్ త్రివేది,లు అన్నారు.మంగళవారం ఉప్పల్ లోని భరత్ నగర్ సరస్వతీ శిశుమందిర్ లో సంస్కృత భాష ప్రవేశ వర్గ సంస్కృత శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...మెదక్ లో మల్లినాథ సూరి సంస్కృత వర్సిటీ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇందుకు సానుకూలంగా ఉందన్నారు .సంస్కృత భాష పట్ల అందరూ మక్కువ పెంచుకోవాలన్నారు. సంస్కృత భాషకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. దేశమంతా సంస్కృత భాష విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.110వైజ్ఞానిక సంస్థల్లో సంస్కృత శ్యాస్త్రాల పట్ల విస్తృతమైన పరిశోధన జరుగుతుందన్నారు.కంప్యూటర్ శాస్త్రవేత్తలు సంస్కృత ధ్యానం చేస్తున్నారన్నారు.150లక్షల మంది సంస్కృతం నేర్చుకున్నారని తెలిపారు.మరో 30లక్షల మంది నేర్చుకుంటున్నారు.దేశంలో 14 సంస్కృత విశ్వవిద్యాలయాలు ఉన్నాయన్నారు. రాబోయే, 5-10సంవ త్సరాలలో చాల మార్పులు వస్తాయన్నారు.ఆరు రోజుల పాటు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు.ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ వ్యాప్తంగా మరింత విస్తృత ప్రచారం చేస్తామన్నారు. అనంతరం నరేంద్రకాప్రేను స్థానికులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ ఇన్చార్జి రాజీవ్ గద్రే,కిషోర్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## వివోఏల సమస్యలను పరిష్కరించాలని తాహసిల్దార్ కు వినతి..




**నిజాంపేట,మే26(సూర్యరేఖ)**మండల వివోఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రీతి,లకు వివోఏల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వివోఏల సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల18 నుండి సమ్మె చేపట్టామన్నారు.ప్రభుత్వం నుండి 5వేల జీతమే ఇస్తున్నారని నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతున్న మాకు మాత్రం చాలీ చాలని జీతంతో కుటుంబ పోషణకు బారమవుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మహిళలను కోటీశ్వరులు చేస్తామని చెప్పి మాటలకే పరిమితం చేస్తున్నారని,చేతలలో చూపించడం లేదని వివోఏలు మండిపడ్డారు.ఇకనైనా ప్రభుత్వం స్పందించి వివోఏలకు 20వేల రూపాయల జీతం అందించేలా చూడాలని లేనిపక్షంలో ఈసమ్మె మరింత ఉధృతంగా కొనసాగిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వివోఏ అధ్యక్షురాలు లలిత,ఉపాధ్యక్షురాలు రామలక్ష్మి, కార్యదర్శి రేణుక,కోశాధికారి సునీత,వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటపూర్ మార్గంలో మూలమలుపు మరిస్తే అంతే సంగతి.!




**నిజాంపేట,మే26(సూర్యరేఖ)** మండలంలోని వెంకటాపూర్(కె)గ్రామ శివారులో కల్వర్టు మూలమలుపు వద్ద భారీ వర్షాలకు రోడ్డు కృంగిపోయి ప్రమాదకరంగా మారింది.నిత్యం వేలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు.రహదారి దెబ్బతినడంతో ప్రయాణం కష్టంగా మారిందని స్థానికులు చెబుతున్నారు.ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి కృంగిపోయిన రోడ్డును పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

## అనారోగ్యంతో ప్రముఖ వ్యాపారవేత్త మృతి..



**నిజాంపేట,మే26(సూర్యరేఖ)**మండల కేంద్రంలో తిరుపతి బీడీ ఫ్యాక్టరీ యజమాని మాజీ వార్డు సభ్యులు ,కైరంకొండ తిరుపతి(70)గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మరణించడం జరిగింది.గ్రామంలో గ్రామస్తులకు మినరల్ వాటర్ కు సంబంధించి ఆయన సొంత ఖర్చులతో భవన నిర్మాణానికి కృషి చేశారు.అలాగే తిరుపతి బీడీ ఫ్యాక్టరీ ద్వారా ఎంతో మంది మహిళలకు ఉపాధి కల్పించిన ఆయన ఆత్మ శాంతి చేకూరాలని రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు ,గ్రామస్తులందరూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆ భగవంతుని ప్రార్థించారు.

## బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్చార్జ్ ఆలే భాస్కర్ ను సత్కరించిన ప్రభుపూజారి



**నాంపల్లి,హైదరాబాద్,మే26(సూర్యరేఖ)** తెలంగాణ భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ కార్యదర్శిగా ప్రభు పూజారి నియమితులైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ఇన్చార్జ్ ఆలే భాస్కర్ ను మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ప్రభు పూజారి మాట్లాడుతూ...బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ గనాతే,బిజెపి సీనియర్ నాయకులు డి.ఆనంద్ గుప్తా,బలవంత చారి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దాం...

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య



**మంచిర్యాల,మే26(సూర్యరేఖ)** బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో మహిళా సంక్షేమ వారోత్సవాలలో భాగంగా బాల్య వివాహాల నిర్మూలనపై డిసిపి భాస్కర్ తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మంచిర్యాల జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు.బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయని ,చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు.బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం 18సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు బాలురకు వివాహాలు జరపడం చట్ట విరుద్ధమని తెలిపారు. తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,యువత సమాజంలో అవగాహన పెంపొందించి బాల్య వివాహాలను అరికట్టేందుకు బాధ్యతగా వ్యవహరించాలని, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు.బాల్య వివాహాల దుష్ప్రభావాలు,చట్టపరమైన, నివారణ చర్యలపై రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల,బెల్లంపల్లి ఏసిపిలు,జిల్లా సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా స్థాయి అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ముస్లింల ప్రత్యేక కార్యక్రమం..

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసీసీ ప్రధాన కార్యదర్శి ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో



**ఉప్పల్,మే26(సూర్యరేఖ)** గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని కోరుతూ,అలాగే గోవు పట్ల గౌరవ భావనను పెంపొందిస్తూ సామాజిక సామరస్యానికి ప్రతీకగా ముస్లిం సోదరులు ముందుకు రావడం అభినందనీయమని మేడ్చల్ మల్కాజ్గిరి డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంఏ జలీల్ పాషా అన్నారు. మంగళవారం సాయంత్రం ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మత సామరస్యాన్ని,పరస్పర గౌరవాన్ని, సోదరభావాన్ని చాటిచెప్పే విధంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముస్లిం మరియు హిందూ సమాజాలకు చెందిన పలువురు నాయకులు, యువకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మొయినుద్దీన్,నజీర్,రబ్బాని,రఫీక్, సలీం ,అమ్జత్, అన్సారీ ఇస్మాయిల్,వసీద్ తదితర ముస్లిం సోదరులతో పాటు హిందూ సమాజానికి చెందిన వెంకటేశ్వర్లు,చెంచులు,మల్లేష్,అశోక్ రెడ్డి,వెంకటేష్, కిరణ్ యాదవ్ పాల్గొన్నారు..

## కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా రెడ్డినాయక్.



**కామారెడ్డి,మే26(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడిగా రెడ్డినాయక్ ను నియమించారు మంగళవారం జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో రెడ్డినాయక్ కు కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ చేతుల మీదుగా నియామకం పత్రాన్ని అందజేశారు .అనంతరంరెడ్డి నాయక్ మాట్లాడుతూ...కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని,అందరిని కలుపుకొని పార్టీ గెలుపుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుని బాధ్యతలను అప్పగించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ సలహాదారులు షబ్బీర్ అలీ,డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షునిగా రెడ్డి నాయక్ ను నియమించినందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్నారై కువైట్ అధ్యక్షులు పర్వాజ్ హమీద్ అభినందనలు తెలిపారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి..

మహిళల ఆర్థికాభివృద్ధికి నూతన భవనం దోహదం..

సర్పంచ్ జరుపుల కాలునాయక్

బాల్యతండాలో మహిళా సమైక్య భవన నిర్మాణానికి శంకుస్థాపన..





**మరిపెడ,మే26(సూర్యరేఖ)** మహిళలు అర్థికాభివృద్ధి సాధించాలని సర్పంచ్ జరుపుల కాలునాయక్ అన్నారు.మంగళవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బాల్యతండా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10లక్షల నిధులతో నిర్మించనున్న మహిళా సమైక్య (వివో)భవన నిర్మాణానికి పంచాయతీ రాజ్ ఏఈ అజయ్ తో కలిసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కాలునాయక్ మాట్లాడుతూ...మహిళలే సమాజం,ఆర్థిక అభివృద్ధికి మూల స్తంభాలన్నారు.మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలు,గ్రామాలు అభివృద్ధి చెందుతాయని సర్పంచ్ అభిప్రాయపడ్డారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు ఆర్థికాభివృద్ధికి కేంద్ర బిందువులుగా నిలుస్తున్నాయని అన్నారు.మహిళలు స్వయం ఉపాధి,పొదుపు,రుణ సదుపాయాలు మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు సంఘాలు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు.మహిళల ఆర్థికాభివృద్ధికి నూతన భవనం దోహదపడుతుందని తెలిపారు.మహిళా సమైక్య భవనం ద్వారా మహిళా సంఘాలు,స్వయం సహాయక సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యక్రమాలు, అవగాహన సదస్సులు,గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకునేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ బానోత్ హరినాయక్, కార్యదర్శి రజిత,ఆర్టిఏ జిల్లా అధ్యక్షుడు రమేష్,బిఆర్ఎస్ నాయకులు బానోత్ పాప నాయక్,విఓ అధ్యక్షురాలు జరుపుల అచ్చమ్మ,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం...

- ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతల భాగయ్య, ఉపాధ్యక్షులు కన్ని బోయిన నర్సింలు....



**కొల్చారం, మే 26( సూర్య రేఖ):-** కొల్చారం మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామంలోని ముదిరాజ్ సంఘ సభ్యులు, పెద్దలు, యువత, ప్రముఖుల సమక్షంలో జరిగిన సమావేశంలో సంఘ భవిష్యత్ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, సామాజిక ఐక్యత తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. అనంతరం ఏకగ్రీవ నిర్ణయంతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. సంఘ అధ్యక్షులుగా చింతల భాగయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులుగా కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్, క్యాషియర్గా కన్నెబోయిన వేణు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శిగా చింతల చంద్రశేఖర్ ముదిరాజ్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన నాయకులకు సంఘ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సంఘ అధ్యక్షుడు చింతల భాగయ్య ముదిరాజ్ మాట్లాడుతూ, సంఘ సభ్యులందరి సహకారంతో ముదిరాజ్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో సంఘ అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, విద్యా మరియు సామాజిక కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని ఆయన అన్నారు. ఉపాధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహులు ముదిరాజ్ మాట్లాడుతూ సంఘ సభ్యులందరూ ఐక్యంగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరినీ కలుపుకుని ముందుకు తీసుకెళ్తామని సంఘ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని, సభ్యుల మధ్య సమన్వయం పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామని సంఘ ఆర్థిక వ్యవహారాల్లో పారదర్శకత పాటిస్తూ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్




**కామారెడ్డి,మే26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులకు తెలిపారు.మంగళవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ.. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు.పతాకావిష్కరణ, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పణ,సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజాప్ర తినిధుల సందేశాలు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించేల కార్యక్రమాలను రూపొందించాలన్నారు.స్టేజీ,మైక్,సౌండ్, త్రాగునీరు, విద్యుత్,పార్కింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందన్నారు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులను కోరారు.అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ విక్టర్ , ఏసిఎల్ బి,ఎన్వి గిరి తదితరులు పాల్గొన్నారు.

## పంట అవశేషాల దహనానికి దూరంగా ఉండాలి..

రైతులకు వ్యవసాయ శాఖ సూచన



**మందమర్రి,మే26(సూర్యరేఖ)** పంటల కోత అనంతరం పొలాల్లో మిగిలే అవశేషాలను కాల్చవద్దని వ్యవసాయ శాఖ మండల అధికారి జి కిరణ్మయి రైతులకు సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని సండ్రోన్ పల్లి రైతు వేదికలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... వరి,మొక్కజొన్న,పత్తి తదితర పంటల అవశేషాలను తగులబెట్టడం వల్ల పర్యావరణంతో పాటు భూసారానికి కూడా తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు.పంట అవశేషాల దహనం కారణంగా గాలిలో కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా నేలలో ఉండే సేంద్రియ పదార్థాలు, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించి భూమి సారవంతత తగ్గిపోతుందని వివరించారు.దీంతో నేల గట్టిపడి పంటల ఎదుగుదలకు ఆటంకం కలిగే ప్రమాదం ఉందన్నారు.రోడ్ల సమీపంలో అవశేషాలను కాల్చడం వల్ల పొగమంచు ఏర్పడి రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వాటిని నేలలో కలపడం,పశువుల మేతగా వినియోగించడం లేదా సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించాలని సూచించారు.పంట అవశేషాలను నేలలో కలపడం ద్వారా భూసారం పెరగడం,నేలలో తేమ ఎక్కువకాలం నిల్వ ఉండడం, సూక్ష్మజీవుల వృద్ధి మెరుగుపడడం వంటి ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు.అలాగే రసాయన ఎరువుల వినియోగం తగ్గి సాగు ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉందని తెలిపారు.పర్యావరణ పరిరక్షణతో పాటు సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి రైతులు సహకరించాలని,పంట అవశేషాల దహనాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.

## వడదెబ్బతో సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మృతి..



**నస్పూర్,మే26(సూర్యరేఖ)** నస్పూర్ పట్టణంలో వడదెబ్బ కారణంగా సింగరేణి రిటైర్డ్ కార్మికుడు మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. పట్టణంలోని సీసీసీ లక్ష్మీనగర్కు చెందిన తోట రాజం (63)మంగళవారం వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం,రాజం మంగళవా రం ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్లి మధ్యాహ్న సమయంలో ఇంటికి చేరుకున్నాడు.అనంతరం అకస్మాత్తుగా అస్వస్థతకు గురికావడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాలలోని మెడిలైఫ్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.అయితే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడు సింగరేణి సంస్థలో పనిచేసి పదవీ విరమణ పొందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.రాజం మృతితో లక్ష్మీనగర్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23, Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# గోదావరి పుష్కరాల నిర్వహణకు సమాయత్తం..



దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు

**మంచిర్యాల,మే26(సూర్యరేఖ)** 2027 గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా సమాయత్తం అవుతుందని దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు తెలిపారు. మంగళవారం సరస్వతి పుష్కరాల 6వ రోజు సందర్భంగా కాళేశ్వరం విచ్చేసిన మంచిర్యాల, భూపాలపల్లి,ములుగు,జగిత్యాల,పెద్దపల్లి కలెక్టర్లతో కలిసి మెగా విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు.సరస్వతి ఆది,అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు కల్పించిన సౌకర్యాలను, మ్యూజియంను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ. ..రాబోయే గోదావరి పుష్కరాల నిర్వహణకు ప్రభుత్వం సుమారు 1వేయి కోట్ల రూపాయల నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందని,సరస్వతి



పుష్కరాల సందర్భంగా ఎదురైన లోటుపాట్లను గుర్తించి,గోదావరి పుష్కరాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంతాల జిల్లాల కలెక్టర్లతో దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. పుష్కరాలకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పారిశుధ్యం,త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్,విద్యుత్ సరఫరా,వీఐపీ, వివిఐపిలు పర్యటనలకు ఏర్పాట్లు,ఇతర అంశాలపై జిల్లాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో నిజామాబాద్,నిర్మల్ జిల్లాల అదనపు కలెక్టర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది లేరు..క్యాష్ లేదు

మాసాయిపేట కెనరా బ్యాంక్‌లో ఖాతాదారుల 'ఆసరా' గోస..

యాసంగి పైసల కోసం రైతుల ఇక్కట్లు..గంటల తరబడి వృద్ధులు,దివ్యాంగుల పడిగాపులు

రోడ్డెక్కుతున్న జనం..రంగంలోకి దిగిన సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి

ఉన్నతాధికారుల ఫోన్ లైన్ లోకి తీసుకుని నిలదీత..

త్వరలోనే మేనేజర్, నగదు ఇస్తామని హామీ






**మాసాయిపేట,మే26(సూర్యరేఖ)**బ్యాంకింగ్ సేవలను ప్రజల చెంతకు చేర్చాలనే లక్ష్యం మాసాయిపేట కెనరా బ్యాంక్ శాఖలో అభాసుపాల వుతోంది.ఇక్కడి బ్యాంక్ నిర్వహణ తీరుపై ఖాతాదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఒకవైపు పూర్తిస్థాయి మేనేజర్ లేకపోవడం,మరోవైపు తీవ్రమైన నగదు కొరత కారణంగా ఈశాఖకు వచ్చే వందలాది మంది నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సిన వివిధ పథకాల సొమ్ముల కోసం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు,వృద్ధులు రోజంతా బ్యాంకు ముందే గడపాల్సి వస్తోంది.

**ఖాతాల్లో 'ధాన్యం' డబ్బులున్నా..చేతికి అందని పరిస్థితి**

ప్రస్తుతం యాసంగి ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతుండటంతో, ప్రభుత్వం రైతుల ఖాతాల్లో నగదును జమ చేస్తోంది.ఎండలను సైతం లెక్కచేయకుండా చుట్టుపక్కల పల్లెల నుండి రైతులు తమ కష్టార్జితాన్ని డ్రా చేసుకునేందుకు తెల్లవారుజామునే బ్యాంకుకు చేరుకుంటున్నారు. అయితే,గంటల తరబడి లైన్లలో నిల్చున్న తర్వాత కౌంటర్ వద్దకు వెళ్తే...బ్యాంకులో నగదు లేదు అనే ఒకే ఒక్క సమాధానంతో సిబ్బంది చేతులెత్తేస్తున్నారు.దీంతో విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయాల్సిన తరుణంలో చేతిలో పైసల్లేక రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతోంది.

**వృద్ధులు,దివ్యాంగుల అవస్థలు వర్ణనాతీతం..**

మరోవైపు ఆసరా పెన్షన్ డబ్బుల కోసం వచ్చే వృద్ధులు,దివ్యాంగుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది.కనీసం కూర్చోవడానికి సరైన వసతులు కూడా లేకపోవడంతో,వృద్ధులు చెట్ల కింద,మెట్లపైనే గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది.నడవలేని స్థితిలో ఆటోలు మాట్లాడుకుని పెన్షన్ పైసల కోసం వస్తే..ఇక్కడేమో రూపాయి లేదంటున్నారు.మా బాధలు పట్టించుకునే నాథుడే లేడని బ్యాంకు ముందర ఒక వృద్ధురాలు కన్నీళ్లు పెట్టుకుంది.

**రంగంలోకి దిగిన ప్రజాప్రతినిధులు: ఉన్నతాధికారులతో చర్చలు..**

బ్యాంకు వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొందనే సమాచారం తెలుసుకున్న మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి వెంటనే అక్కడికి చేరుకున్నారు.బ్యాంకు లోపల,బయట ఉన్న ఖాతాదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన..తక్షణమే మొబైల్ ద్వారా బ్యాంక్ ఉన్నతాధికారులను ఫోన్ లైన్ లోకి తీసుకున్నారు.రైతులు,వృద్ధులు,దివ్యాంగులు పడుతున్న ఇబ్బందులను కృష్ణారెడ్డి ఉన్నతాధికారులకు పూసగుచ్చినట్లు వివరించారు .పూర్తిస్థాయి మేనేజర్ లేకపోవడం వల్లే పర్యవేక్షణ లోపించిందని,క్యాష్ నిల్వలను ఎందుకు సకాలంలో తెప్పించడం లేదని నిలదీశారు.

**త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం..**
**అధికారుల హామీ**

సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడి చొరవ మరియు రైతుల ఆగ్రహాన్ని గమనించిన బ్యాంక్ పై అధికారులు సానుకూలంగా స్పందించారు.మాసాయిపేట కెనరా బ్యాంక్ సమస్యను తాము ప్రతిష్టాత్మకంగా తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఖాతాదారుల రద్దీకి సరిపడా తగినంత నగదును అత్యవసరంగా పంపిస్తామని,బ్యాంకు రోజువారీ లావాదేవీలను చక్కదిద్దేందుకు త్వరలోనే పూర్తిస్థాయి మేనేజర్‌ను అందుబాటులో ఉంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పోతంపల్లి సర్పంచ్ మాధవరెడ్డి,స్థానిక నాయకులు,పెద్ద సంఖ్యలో రైతులు, ప్రజలు పాల్గొన్నారు.ఒకవేళ అధికారులు ఇచ్చిన హామీ ప్రకారం సమస్య తీరకపోతే తదుపరి చర్యలు తీవ్రంగా ఉంటాయని స్థానిక నాయకులు హెచ్చరించారు.

## రూ.12,25,850లుగా జల్ పల్లి తైబజార్ వేలం..

**జల్ పల్లి,మే26(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ కార్యాలయంలో మంగళవారం తైబజార్ వేలంపాట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి.వెంకట్రామ్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ వేలం పాటలో నాగభూషణం,ఆమేర్,మహమ్మద్ అలీలు పాల్గొనగా అధికంగా మొహమ్మద్ అలీ వేలంపాట పాడి తైబజార్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ... గతేడాది 2025-26 సంవత్సరానికి గాను 11లక్షల3500 వేలం జరిగిందని,ప్రస్తుతం 2026-27 సంవత్సరానికి రూ.12,25,850 వేలంపాట జరిగిందన్నారు.గత సంవత్సరం కంటే,ఈ సంవత్సరం 1లక్ష 22వేలు అదనంగా వేలం జరిగిందని డిప్యూటీ కమిషనర్ తెలిపారు.తైబజార్ వేలం దక్కించుకున్నవారు.2026 జూన్ 1వ తేదీ నుంచి 2027 మే 31వ



తేదీ వరకు వీధి వ్యాపారుల నుంచి రుసుం వసూలు చేసుకోవచ్చన్నారు.సర్కిల్ కార్యాలయం అధికారులు సూచించిన మేరకే వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేయాలన్నారు.తమ ఇష్టారాజ్యంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని డిసి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి జ్యోతి, విశ్రాంత ఆడిట్ ఆఫీసర్ మస్తాన్ అలీ తదితరులు పాల్గొన్నారు

## సీఎం ప్రకటించిన వేతనాల సవరణ కార్మికులకు వ్యతిరేక నిర్ణయం..

రాష్ట్ర మున్సిపల్ సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఏసు రత్నం



**మేడ్చల్,మే26(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ ఢకాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం గుండ్ల పోచంపల్లిలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా తెలంగాణ మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యేసు రత్నం,రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి హాజరై,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రసంగించారు. జూన్ 23,24 తేదీలలో నిర్వహించనున్న రాష్ట్ర మున్సిపల్ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అలాగే మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించా లని,రెండో పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలని,రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఉద్యోగులు,కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికులకు కనీస వేతనం 20వేల రూపాయలు పెంచామని చెప్పుకోవడం హాస్యస్పదంగా ఉందన్నారు.అను స్కిల్డ్ కొరకరుకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కనీస వేతనం 16000 నిర్ణయించి ఐస్ కిల్డ్ కార్మికునికి 20000 రూపాయలు పెంచి అమలు చేస్తున్నమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 26వేలు చేయాలని అన్నారు.

## రైతులకు జిలుగావిత్తనాల కేంద్రం ప్రారంభం..

**గాంధారి,మే26(సూర్యరేఖ)**



ంమంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముదిల్లిలో జిలుగా విత్తనాల కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బండారి పరమేశ్వర్,పిఎసిఎస్ చైర్మన్ సజ్జనపల్లి సాయిరాం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు


## బెల్లంపల్లి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్ యాదవ్‌కు ఘన సన్మానం



**బెల్లంపల్లి,మే26(సూర్యరేఖ)** బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బండి ప్రభాకర్ యాదవ్‌ను కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఘనంగా సన్మానించారు.కన్నాల బస్తికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు టింకరి అలేఖ్య రాజు ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ కార్యాలయంలో శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బండి ప్రభాకర్ యాదవ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చిలుముల శంకర్,గెల్లి రాజలింగు, ఆరకొండ మొండి,సిలివేరి సత్యనారాయణ,ఖదీర్ బాయ్,ఆడెపు మహేష్, బబ్లు,హరీష్ పాండే, రాజబ్రహ్మం,కేశవేను శ్రీను,వేముల వెంకటి,మాచర్ల గట్టయ్య,నాగన వేణి రవికుమార్,నాగన వేణి మురళి,రంజిత్,మాచర్ల శ్రావణ్,గోస్కుల సంపత్, సన్నీ, మహంకాళి బాబు,సిద్దు,లడ్డు, చరణ్, అక్షయ్, బన్నీతో పాటు బస్తీ మహిళలు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరికి క్షమాపణ చెప్పాలి..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని డిమాండ్ చేసిన
సామాజిక కార్యకర్త రాము ముదిరాజ్ డిమాండ్



**దామరగిద్ద మే26(సూర్యరేఖ)** మక్తల్ నియోజకవర్గం ప్రస్తుత ఎమ్మెల్యే మంత్రి వాకిటి శ్రీహరిని అవమానించేలా ప్రవర్తించిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పాలని సామాజిక కార్యకర్త రాము ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...సర్పంచ్ స్థాయి నుండి కార్యకర్తల కష్టసుఖాలు,నాయకుల బాధక సాధకాలు తెలుసుకుంటూ అంచలంచలుగా ఎదుగుతూ బహుజనుల బిడ్డగా పైకి వచ్చిన నాయకుడు మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ అని వ్యాఖ్యానిం ంచారు.అలాంటి వ్యక్తిని అవమానించేలా వాకిటి శ్రీహరి పట్ల తోటి మంత్రి అయిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మర్యాదలేకుండా దురుసుగా ప్రవర్తిస్తూ ప్రెస్ మీట్ లో మీడియా ముఖంగా మంత్రి వాకిటి శ్రీహరిపై పేపర్లు విసిరేస్తూ అమర్యాదగా ప్రవర్తించడాన్ని ఖండిస్తున్నామన్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీరును తప్పు పడుతున్నామని,ఇది యావత్ ముదిరాజ్ జాతికి జరిగిన అవమానంగా భావిస్తున్నట్లు వ్యాఖ్యానించారు.తక్షణమే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా సమక్షంలో మంత్రి వాకిటి శ్రీహరికి క్షమాపణ చెప్పాలని

# మేడ్చల్ లో యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు..







పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..
ఎఫ్‌టీఎల్ పరిధిలోనూ ఆగని నిర్మాణాలు..
భవిష్యత్తు రోడ్లపైనే అక్రమ నిర్మాణాల గురి..

**మేడ్చల్,మే26(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.నిబంధనలను నడిరోడ్డుపై తుంగలో తొక్కుతూ వందకు పైగా అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా వెలుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.కాసుల కక్కుర్తితో కొందరు అధికారులు అక్రమార్కులకు పరోక్షంగా కొమ్ము కాస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం,స్వార్థం కారణంగా మేడ్చల్ పట్టణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు అనుమతులు లేకుండానే భారీ కమర్షియల్ షెడ్లు,బహుళ అంతస్తుల భవనాలు, విలాసవంతమైన స్విమ్మింగ్ పూల్స్ ఇక్కడ వెలుస్తుండటం గమనార్హం.

**ఎఫ్‌టీఎల్ పరిధిలోనూ ఆగని నిర్మాణాలు..**

రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పరిరక్షణ కోసం, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడానికి ప్రత్యేకంగా హైడ్రా వ్యవస్థను తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రభుత్వం గట్టిగా హెచ్చరిస్తున్నా, మేడ్చల్ సర్కిల్ పరిధిలో పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది.తాజాగా ఇక్కడ ఎఫ్‌టీఎల్ పరిధిలోనే పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు వెలుస్తుండటం విస్మయం కలిగిస్తోంది.


ఇంత జరుగుతున్నా స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు కళ్లు మూసుకుని కూర్చున్నారంటూ ప్రజలు మండిపడుతున్నారు.అసలు మేడ్చల్‌లో హైడ్రా నిబంధనలు అమలు అవుతున్నాయా లేదా ? లేక ఇక్కడి అధికారులు హైడ్రా హెచ్చరికలను కూడా బేఖాతరు చేస్తున్నారా ?అని పట్టణవాసులు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు.

**భవిష్యత్తు రోడ్లపైనే అక్రమ నిర్మాణాల గురి..**

ప్రభుత్వం భవిష్యత్తు అవసరాల కోసం, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా రోడ్ల విస్తరణ కోసం కొన్ని సర్వే నెంబర్లను కేటాయిస్తూ ప్రత్యేక అభివృద్ధి నివేదికలను సిద్ధం చేసింది.అయితే,ఈ నివేదికలను సైతం లెక్కచేయకుండా అక్రమ నిర్మాణదారులు రెచ్చిపోతున్నారు.టౌన్ ప్లానింగ్ అధికారులతో కుమ్మక్కై రోడ్ల విస్తరణకు కేటాయించిన స్థలాల్లో సైతం యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు.పట్టణ ప్రణాళిక విభాగం ఎలాంటి ముందస్తు ప్రణాళికలు అమలు చేయకపోవడంతో పట్టణ పురోగతి ప్రశ్నార్థకంగా మారింది.అక్రమ నిర్మాణాలను తక్షణమే అడ్డుకోకపోతే భవిష్యత్తులో మేడ్చల్ పట్టణానికి తీవ్ర ప్రమాదమేనని,తీవ్రమైన మౌలిక వసతుల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**పేదోడికి ఒక న్యాయం.. బడా బాబులకు ఒక న్యాయమా...**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడంలో అధికారులు అవలంబిస్తున్న రెండు కళ్ల




సిద్ధాంతంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వందల చదరపు గజాల్లో,కోట్లాది రూపాయల ఖర్చుతో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భారీ కమర్షియల్ కాంప్లెక్స్‌లు, భవనాలపై అధికారులు కనీసం కన్నెత్తి చూడటం లేదు.తమ పొట్టకూటి కోసం లేదా చిన్న అవసరం కోసం పేద ప్రజలు వేసుకునే చిన్నపాటి రేకుల షెడ్లను,ఇళ్లను మాత్రం సర్కిల్ సిబ్బంది ఏమాత్రం కనికరం లేకుండా కూల్చివేస్తున్నారు.చట్టం కేవలం పేదవాడిపైనే ప్రతాపం చూపిస్తుందా.? బడా బాబుల భారీ అక్రమ నిర్మాణాలకు ఒక న్యాయం..పేదవాడి చిన్న డబ్బాకు ఒక న్యాయమా? అని స్థానికులు నిలదీస్తున్నారు.

# మల్టీపర్పస్ వర్కర్స్ సేవలు వెలకట్టలేనివి..

గ్రామాల అభివృద్ధిలో మల్టీపర్పస్ వర్కర్స్,కారోబార్ల కీలక పాత్ర..
మరిపెడ ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి
నూతన అధ్యక్షుడు అలువాల యాదగిరి,ప్రధాన కార్యదర్శి ఆకారం వేణులకు సన్మానం..
నూతన కమిటీకి అభినందనలు..





**మరిపెడ,మే26(సూర్యరేఖ)** మల్టీపర్పస్ వర్కర్స్ సేవలు వెలకట్టలేనివని మరిపెడ ఎంపీడీవో బి.వేణుగోపాల్ రెడ్డి అన్నారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్,కారోబార్ల నూతన కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి,ఎంపీఓ దారావత్ సొమ్లానాయక్,లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అలువాల యాదగిరి,ప్రధాన కార్యదర్శి ఆకారం వేణులకు సన్మానించి నూతన కమిటీని అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మరిపెడ మండలంలోని 48 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్స్ సేవలు మరువలేనివన్నారు.గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో మల్టీ పర్పస్ వర్కర్ల పాత్ర ఎంతో ఉంటుందని తెలిపారు.మీ కృషివల్లే గ్రామ పంచాయతీ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయని,భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కోసం అందరూ ఐక్యమత్యంతో పని చేయాలని అన్నారు.

**ఎంపీడబ్ల్యూఓ నూతన కమిటీ ఎన్నిక..**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం పంచాయతీ వర్కర్స్,కారోబార్ల యూనియన్ (సిఐటియు) అనుబంధం నూతన కమిటీ మంగళవారం ఎన్నుకున్నారు.మండల అధ్యక్షులుగా అలవాల యాదగిరి (అబ్బాయి పాలెం),ప్రధాన కార్యదర్శిగా ఆకారం వేణు(ఎడ్జర్ల),ఉపాధ్యక్షులుగా ఆలేటీ హుస్సేన్ (ఎల్లంపేట),సహాయ కార్యదర్శిగా భూక్య బాలు (డిఎస్ఆర్ జండాల్ తండా),కోశాధికారిగా షేక్ యాకూబ్ ఆలీ (గుండెపుడి),ప్రచార కార్యదర్శిగా గంగుల మహేష్ (చిల్లంచర్ల),గౌరవ సభ్యులుగా భూషిపాక చిరంజీవి (ఆనేపురం)లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాలలో ఎల్లబోయిన మహేష్ (గాలివారిగూడెం),ధరవత్ వీరన్న (దరవాత్ తండా), మిడతపల్లి యాకయ్య (బావోజిగూడెం),జినక వెంకన్న (అబ్బాయిపాలెం),భ్యూ కిషన్ (సోమ్లాతండ), బానోత్ మల్సూర్ (లక్ష్మ తండా),గుగ్గిళ్ళ రామచంద్రు (బురహాన్ పురం), ఆయా గ్రామాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందా

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది.సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు.సింగరేణి సంస్థ,ఇందులో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు సంపూర్ణ అవగాహన ఉందని, సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి,సీఎండీ జ్యోతిబుద్ధ ప్రసాద్ లతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ సంస్థకు 125 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని,ఇది ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు కేసీఆర్ మార్గనిర్దేశంతో పార్లమెంటులో పోరాడుతానని,ప్రధాని నరేంద్రమోడీతో మాట్లాడుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.సింగరేణిలో పని చేస్తున్న యువ కార్మికులు సంఘంలో చురుకైన పాత్ర పోషించే విధంగా మరింత ప్రోత్సహిస్తూ,కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టా మధుకర్,బాల్క సుమన్, దివాకర్ రావు,గండ్ర వెంకటరమణారెడ్డి,రేగా కాంతారావు,బానోతు హరిప్రియ,దుర్గం చిన్నయ్య,దిండిగల రాజేందర్,చిరుమళ్ల రాకేష్,కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరులైన

## ఉచిత వైద్యం అందించడమే కాంగ్రెస్ లక్ష్యం ..

హెల్త్ కార్డ్ లు పంపిణీ చేసిన దేప భాస్కర్ రెడ్డి



**జల్ పల్లి,మే26(సూర్యరేఖ)** పేద ప్రజలకు ఉచితంగా,నాణ్యమైన వైద్య సేవలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.ఈ మేరకు మంగళవారం జల్ పల్లి సర్కిల్ పహాడీ షరీఫ్ 64వ డివిజన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ యూసుఫ్ ఖాద్రి ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...పేద, తరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం భారంగా,మారకూడదనే ఉద్దేశంతో, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డుల ద్వారా ఉచిత వైద్య సేవలను అందిస్తుందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యాధునిక వసతులు,నిపుణులైన వైద్యులు, అవసరమైన మందులను కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిందని,పేద ప్రజలందరికీ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిలలో మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అఫ్జల్, భూపాల్ రెడ్డి,ఫాజిల్ ఖాద్రి,భాను,వసీం, రజనీకాంత్ గౌడ్, నిస్సార్,హసన్,ఓమర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పేద ప్రజలు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మృతి చెందిన కూలీ కుటుంబానికి రూ.పది లక్షల భీమా అందజేత



**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)** ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన ఓ కూలీ కుటుంబానికి తపాలా శాఖ,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఐపీపీబీ),స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ లు అండగా నిలిచాయి.ప్రమాద భీమా పాలసీ కింద రూ.10 లక్షల ప్రమాద మరణ భీమా క్లెయిమ్ ను బాధిత కుటుంబానికి అందించారు. వివరాల ప్రకారం..కాటేదాన్ కు చెందిన బోయిని మొగులన్న కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.కాగా ఆయన రూ.559 ప్రీమియం చెల్లించి ప్రమాద భీమా పథకంలో చేరారు.వనపర్తి జిల్లా కాతేపల్లి గ్రామంలో బావిలో ప్రమాదవశాత్తు పడి ఆయన మరణించారు.ఈ మేరకు సంబంధించిన క్లెయిమ్ మొత్తం రూ.10 లక్షలను మృతుని భార్య,నామినీ బోయిని పద్మకు తపాలా శాఖ,ఐపీపీబీ,స్టార్ హెల్త్ బృందాల సమన్వయంతో క్లెయిమ్ పరిష్కార ప్రక్రియలో భాగంగా అందజేశారు. తపాలా శాఖ,ఐపీపీబీ సులభంగా,సరసమైన భీమా పథకాల ద్వారా పౌరులకు ఆర్థిక భద్రత,భీమా సహాయాన్ని అందించే తమ నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించాయి.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ కెఈ జోయెల్,ఐపీపీబీ సీనియర్ మేనేజర్ సీహెచ్ శోభ,ఐపీపీబీ ఎగ్జిక్యూటివ్ ఉజ్మా ఖానం,స్టార్ హెల్త్ క్లస్టర్ మేనేజర్ జె.పవన్ కుమార్,ఓఏ వెంకట్ రెడ్డి,కాటేదాన్ ఎస్‌పీఎం ఆర్.ప్రసాద్,పోస్ట్ మెన్ టి.శివ కుమార్,ఆర్.శివ ,ప్రత్యూష, మహమ్మద్ జియావుల్ హక్,కాటేదాన్ జాబిలిలు పాల్గొన్నారు

## నిబంధనలకు విరుద్ధంగా సెన్సస్ హౌసెస్ కేటాయించిన రాజేంద్రనగర్ సర్కిల్ సెన్సెస్ అధికారులు


తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ



**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)** సెన్సస్ 2027నిబంధనల ప్రకారం ఒక ఎన్యూమరేటర్ కు 150 నుంచి180 సెన్సస్ హౌసెస్ కేటాయించాలని, రాజేంద్రనగర్ సర్కిల్లో ఇందుకు విరుద్ధంగా 400నుంచి దాదాపు 800 వరకు సెన్సస్ హౌసెస్ కేటాయించారని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ అన్నారు.ఇది ఎన్యూమరేటర్లను వత్తిడికి గురిచేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...మహిళా ఎన్యూమరేటర్లు గణన గృహాల సంఖ్య 780 నుంచి తగ్గించమని అడిగితే ఇచ్చినవన్నీ చేయాల్సిందే అంటూ ఎన్యూమరేటర్ ల పేర్లను ప్రస్తావిస్తూ వాయిస్ మెసెజస్ లు పెట్టి మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు.ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని,ఎక్కువ హౌసెస్ ఇవ్వడం వల్ల వత్తిడిలో తప్పులు దొర్లి,సమాచారం తప్పు అయ్యే పరిస్థితి ఏర్పడవచ్చన్నారు.కాబట్టి దీనిని పరిగణనలోకి తీసుకుని సెన్సస్ 2027 ప్రకారం గణన గృహాలను వచ్చేలా చూసి,ఎన్యూమరేటర్ లకు సపోర్ట్ చేసి వాళ్ళ విధులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు.

# గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్,కారోబార్ల యూనియన్ మరిపెడ మండల నూతన కమిటీ ఎన్నిక..





అధ్యక్షుడిగా అలవాల యాదగిరి,ప్రధాన కార్యదర్శిగా ఆకారం వేణు..

**మరిపెడ,మే26(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్,కారోబార్ల యూనియన్ (సీఐటీయూ అనుబంధం)మరిపెడ మండల నూతన కమిటీని మరిపెడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా అలవాల యాదగిరి (అబ్బాయిపాలెం),ప్రధాన కార్యదర్శిగా ఆకారం వేణు(ఎడ్జెర్ల),ఉపాధ్యక్షుడిగా ఆలేటీ హుస్సేన్ (ఎల్లంపేట),సహాయ కార్యదర్శిగా భూక్య బాలు (డీఎస్ఆర్ జండాల్ తండా) ,కోశాధికారిగా షేక్ యాకూబ్ ఆలీ(గుండెపుడి),ప్రచార కార్యదర్శిగా గంగుల మహేష్ (చిల్లంచర్ల),గౌరవ సభ్యుడిగా భూషిపాక చిరంజీవి(ఆనేపురం)లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతూ.. .గ్రామ పంచాయతీ వర్కర్స్,కారోబార్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు గ్రామపంచాయతీ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడతామని తెలిపారు.తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లబోయిన మహేష్( గాలివారి గూడెం), ధరవత్ వీరన్న(దరవాత్ తండా), మిడతపల్లి యాకయ్య (బావోజిగూడెం), జినక వెంకన్న (అబ్బాయిపాలెం), భూక్యా కిషన్ (సోమ్లాతండ),బానోత్ మల్సూర్ (లక్ష్మ తండా), గుగ్గిళ్ళ రామచంద్రు (బురహాన్‌పురం), వివిధ గ్రామాల పంచాయతీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# కబ్జాలతో కనుమరుగవుతున్న మామిడికుంట చెరువు,అప్పచెరువు,బ్రాహ్మణ చెరువు,పెద్ద చెరువులు ..

ప్రభుత్వ స్థలాలు,చెరువుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి..

ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యమే చెరువులు ఆక్రమణ..

హైడ్రాను కోరిన శీలం తిరుపతిరెడ్డి

**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ):** రాజేంద్రనగర్ పరిధిలో చెరువులు కబ్జాదారుల ఆక్రమణతో కనుమరుగవుతున్న నేపథ్యంలో చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను రాజేంద్రనగర్ డివిజన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు శీలం తిరుపతిరెడ్డి కోరారు.ఈ మేరకు హైదరాబాద్ లోని బుద్ధభవన్‌లో ఉన్న హైడ్రా కార్యాలయంలో శీలం తిరుపతిరెడ్డి హైడ్రా కమిషనర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా స్థానికంగా జరుగుతున్న అక్రమాలను వివరించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా శీలం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...స్థానికంగా ఉన్న మామిడికుంట చెరువు,అప్ప చెరువు,బ్రాహ్మణ చెరువు,పెద్ద చెరువు పరిరక్షణ చేపట్టాలన్నారు. మామిడికుంట చెరువు సర్వే నెంబర్ 247,248లో 19.15 ఎకరాలలో మామిడి కుంట చెరువు విస్తరించి ఉందని,ప్రజా ప్రతినిధులు అండదండలతో అందులో సుమారు10ఎకరాలు ఇప్పటికే స్థానిక కంపెనీ యజమాన్యం కబ్జా చేశారని ఆరోపించారు.ఈ విషయం గురించి,ఇరిగేషన్ అధికారులకు తెలిసిన పట్టించుకోవడం లేదని



25/5/26

Complaint Regarding Illegal Encroachments and Damage to Government Lakes

To
Sri AV Ranganath Sir
Commissioner, HYDRAA
Hyderabad

COMMISSIONER HYDRAA Inward No: 2579 Date: 25/5/26 Sign:

Subject: Urgent Complaint Regarding Illegal Encroachments, Damage to Government Lakes, Flood Danger, and Request for Immediate Protection Measures at Gaganpahad

Respected Sir,

I respectfully submit this complaint seeking urgent intervention and protection of important government lakes situated in Gaganpahad area, which are presently facing illegal encroachments, land grabbing activities, destruction of tank bunds, obstruction of natural water channels, and serious environmental damage.

The affected lakes are:

1. Mamidikunta Lake – Lake ID: 2931
2. APPA Cheruvu – Lake ID: 2900
3. Brahman Cheruvu – Lake ID: 2930
4. Pedda Cheruvu – Lake ID: 2921

These lakes are valuable public water bodies and important sources for groundwater recharge, rainwater storage, flood control, and environmental protection for surrounding villages and colonies.



,ప్రతి వర్షాకాలంలో భూకబ్జాదారులు చెరువు లు నీళ్లు ఉండకుండా అక్రమంగా తూమును ధ్వంసం చేసి నీటిని బయటికి వదిలేస్తున్నారని తెలిపారు .14 కుంటలకు సంబంధించిన వివరాలు,మ్యాప్లు రెవెన్యూ, నీటిపారుదల శాఖల దస్త్రాల్లో భద్రంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవి కనిపించడం లేదని,రెవెన్యూ రికార్డుల్లో కుంట ప్రాంతంగా నమోదైనప్పటికీ శిఖం భూములు లేకుండా పోయాయని ఆరోపించారు. అంతేకాకుండా ఆక్రమణల తొలగింపు ప్రక్రియను పూర్తి చేసి పర్యావరణ సంరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఈ మేరకు ఫిర్యాదును స్వీకరించిన హైడ్రా అధికారులు,సంబంధిత అంశాలపై పూర్తి స్థాయిలో పరిశీలన చేపట్టి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు.

## అత్తాపూర్ జాయ్ ఆసుపత్రి దారుణం..!

స్టంట్ వేస్తున్న క్రమంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి..

ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు



**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)** వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ప్రాణాలు కోల్పోయాడంటూ అత్తాపూర్ పరిధిలోని ప్రముఖ 'జాయ్ ఆసుపత్రి' వద్ద మృతుడి కుటుంబ సభ్యులు,బంధువులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.వివరాల ప్రకారం..?మధుబన్ కాలనీకి చెందిన శ్రీనివాసరావు (45) అనే వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నారు.ఆయనకు మంచి క్రికెటర్‌గా,బ్యాట్స్‌మెన్‌గా కూడా స్థానికంగా గుర్తింపు ఉంది.కాగా సోమవారం రాత్రి శ్రీనివాసరావుకు అకస్మాత్తుగా ఛాతిలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు.?మరుసటి రోజు ఉదయం తదుపరి వైద్యం నిమిత్తం అత్తాపూర్ లోని జాయ్ ఆసుపత్రికి తీసుకువచ్చారు.అక్కడ వైద్యులు ఆయనకు యాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించగా గుండెలో ఎడమ వైపు 90 శాతం,కుడి వైపు 10 శాతం బ్లాక్‌లు ఉన్నట్లు గుర్తించారు.దీనికి చికిత్సలో భాగంగా వైద్యులు గుండెకు స్టంట్ వేసే ప్రక్రియను ప్రారంభించారు.అయితే స్టంట్ వేస్తున్న సమయంలోనే శ్రీనివాసరావు అకస్మాత్తుగా మృతి చెందారు.?విషయం తెలుసుకున్న మృతుని కుటుంబ సభ్యులు ఆసుపత్రి యాజమాన్యం,వైద్యుల నిర్లక్ష్యం వల్లే శ్రీనివాసరావు ప్రాణాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు.ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని స్టంట్ పేరిట ప్రాణాలు తీశారని ఆరోపించారు.తమకు న్యాయం జరిగే వరకు శ్రీనివాసరావు మృతదేహాన్ని ఆసుపత్రి నుంచి కదిలించేది లేదంటూ భీష్మించుకు కూర్చున్నారు.ఈ క్రమంలో ఆసుపత్రి సిబ్బందిలో ఒకరిపై దాడి జరగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.అప్పటివరకు తమతో ఎంతో యాక్టివ్‌గా ఉన్న శ్రీనివాసరావు అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబంలో తీవ్ర విషాదం నిండింది.శ్రీనివాసరావుకు 7 ఏళ్ల కుమారుడు ఉన్నాడు.తండ్రి విగతజీవిగా పడి ఉండటం చూసి ఆ బాలుడు ఏడుస్తున్న తీరు అక్కడున్న వారిని తీవ్రంగా చలింపజేసింది.?ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన సమాచారం మేరకు అత్తాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు.ఆందోళన చేస్తున్న మృతుడి బంధువులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.అనంతరం శ్రీనివాసరావు బంధువులను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి వారి నుంచి రాతపూర్వక ఫిర్యాదును స్వీకరించి, కేసు నమోదు చేశారు.?ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.అనంతరం శ్రీనివాసరావు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

## రామాయంపేటలో మహిళా వారోత్సవాలు

వార్డుల్లో ర్యాలీలు, ఇంటింటి సర్వే

గ్రూపులలో లేని 52 మంది మహిళల గుర్తింపు

– మెప్మా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం..




**రామాయంపేట,మే27(సూర్య రేఖ) :** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం రామాయంపేట మున్సిపాలిటీలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు.మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులతో పట్టణంలోని అన్ని వార్డులలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు.ర్యాలీ అనంతరం ఇంటింటికీ సర్వే చేపట్టి,ఇప్పటివరకు స్వయం సహాయక సంఘాల్లో చేరని మహిళలను గుర్తించారు.రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 12 వార్డులలో మొత్తం 52 మంది మహిళలు గ్రూపులలో లేరని ఆర్పీ లు గుర్తించారు.వీరందరినీ త్వరలో మహిళా సంఘాల్లో చేర్చి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ–మెప్మా,టీఎంసీ సునీత ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో రామాయంపేట మెప్మా రిసోర్స్ పర్సన్లు మర్కు లావణ్య,రజిత,వసంత,శ్రీలత (టీఎల్ఎఫ్ ఆర్పీ),రూప,స్వాతి,స్రవంతి, విజయశ్రీ,రోహిణి,లావణ్య,కవిత,తరంగిణి,ఆర్.స్రవంతి,బాల్ లక్ష్మి, ఓబీ లు,మహిళా సంఘాల ప్రతినిధులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ లో రూ.1000 కోట్ల భూకుంభకోణం..బయటపెట్టిన హరీష్ రావు.!

పెద్దషాపూర్ లో ప్రభుత్వ భూమి ధారాదత్తం..



**రాజేంద్రనగర్,మే26(సూర్యరేఖ)**శంషాబాద్ మండలంలో రూ.వెయ్యి కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేశారని మాజీ మంత్రి,బిఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు ఆరోపించారు.శంషాబాద్ మండలం పెద్దషాపూర్‌లో 170 ఎకరాల భూమి ప్రభుత్వానికి చెందినదని ఆర్‌డిఓ పేర్కొన్న నాలుగు రోజుల వ్యవధిలో అక్కడి తహసీల్దార్ పట్టా భూమిగా ఆదేశాలు ఇచ్చారని చెప్పారు.రూ.వెయ్యి కోట్ల స్కామ్ జరిగితే..తహసీల్దార్‌ను బదిలీ చేసి చేతులు దులిపేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి,సత్యవతి రాథోడ్, కొప్పుల ఈశ్వర్ బిఆర్ఎస్ నేతలు ఎల్.రమణ,ముఠా గోపాల్‌తో కలిసి హరీష్‌రావు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. రైతుల ధాన్యం కొనుగోలు చేతగాదు, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాదు గానీ,ప్రభుత్వ భూములను అందిన కాడికి కొల్లగొడుతున్నారని మండిపడ్డారు .వెయ్యి కోట్ల కాంగ్రెస్ స్కాంను ఆధారాలతో సహా బయట పెడుతున్నామని,సిట్ లేదా సిఐడీ విచారణ జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ స్కాంలో ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ 173 నుంచి 183 మధ్య ఉన్న భూమిలో 170 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేసే కుట్ర జరిగిందని పేర్కొన్నారు.తహసీల్దార్ భూములు అప్పగించారని హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.భూములు ధారాదత్తం చేసిన తహసీల్దార్ ను కేవలం ట్రాన్స్ ఫర్ చేసి చేతులు దులుపుకున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ భూమిని పట్టా భూమి అని తహసీల్దార్ ఎలా చెప్పగలుగుతారు.? అని హరీశ్ రావు ప్రశ్నించారు.అక్రమాలు జరిగినా ఎందుకు చర్యలు తీసుకోలేదని హరీశ్ రావు మండిపడ్డారు. తహసీల్దార్ ఆర్డర్ పై ఎందుకు విచారణ చేయలేదన్నారు.తహసీల్దార్ ఆర్డర్ ను ఎందుకు వెనక్కి తీసుకోలేదన్నారు.ఈ అవినీతితో ప్రభుత్వానికి సంబంధం లేకుంటే..తహసీల్దార్ ఆర్డర్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

22 ఎకరాల మేర కబ్జాలను తొలగించిన హైడ్రా

ఖైతలాపూర్లోని రహదారి ఆక్రమణల తొలగింపు

**హైదరాబాద్ :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. × చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. × హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలిం చింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారిం చుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

# ఇమ్యూనిటీని 10 రెట్లు పెంచే స్పెషల్ డ్రింక్..

### ఉదయాన్నే తాగితే శరీరంలో జరిగే అద్భుతాలు ఇవే..



ప్రకృతిలో ఎన్నో రకాల సహజ సిద్ధమైన ఔషధ మొక్కలు ఉన్నాయి.. అలాంటి వాటి గురించి చాలా మందికి తెలియదు.. అయితే.. ప్రకృతి ప్రసాదించిన మొక్కల గురించి తెలుసుకుంటే ఎన్నో సమస్యలను దూరం చేసుకోవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. అలాంటి పవర్‌ఫుల్ మొక్కల్లో తిప్పతీగ ఒకటి.. వాస్తవానికి సీజనల్ మార్పులు, వాతావరణంలో వచ్చే మార్పుల వల్ల తరచుగా ఎదురయ్యే ఆరోగ్య సమస్యలలో జలుబు, దగ్గు, కఫం, శ్లేష్మాలు, ఇతర ఇన్ఫ్లమేషన్లు .. పలు సమస్యలు ఉంటాయి.. ముఖ్యంగా అన్ని సీజన్లలో, వర్షాలు కురిసేటప్పుడు, వాతావరణం చల్లగా ఉన్నప్పుడు ఈ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ఈ ఇన్ఫ్లమేషన్ల నుండి రక్షణ కల్పించి, శరీరంలో రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి తిప్పతీగ (గుడుచి) కషాయం అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది.

**తిప్పతీగ కషాయం మూడు ప్రధాన మార్గాలలో రోగనిరోధక వ్యవస్థకు తోడ్పడుతుంది:**

1. క్రిములను నాశనం చేయడంలో సహాయం: చల్లని వాతావరణంలో శరీరంలోకి బాక్టీరియా -- వైరస్‌లు సులభంగా ప్రవేశిస్తాయి. తిప్పతీగలోని 15 రకాల ఆల్కలాయిడ్స్, 6 రకాల గ్లైకోసైడ్స్ రక్తంలో గస్తీ కాసే మాక్రోఫేజ్ కణాలను శక్తివంతం చేస్తాయి. ఈ మాక్రోఫేజ్ కణాలలోని లైసోజోమ్‌ల సంఖ్యను పెంచడం ద్వారా, వైరస్‌లు, బాక్టీరియాలు వేగంగా నాశనం అవుతాయి. లైసోజోమ్‌లు క్రిములను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేసి, వాటిని భస్మం చేస్తాయి. ఇది శరీరాన్ని ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుతుంది.

2. ఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడం: సీజనల్ మార్పుల వల్ల శరీరంలో ఇన్ఫ్లమేషన్ పెరుగుతుంది. ఈ ఇన్ఫ్లమేషన్ విడుదల చేసేవి శ్లేష్మం, కఫం వంటి వాటికి కారణమవుతాయి. తిప్పతీగలోని 16 రకాల ఆల్కలాయిడ్స్, 6 రకాల గ్లైకోసైడ్స్ ఈ ఇన్ఫ్లమేటరీ మీడియేటర్స్‌ను నాశనం చేసి, ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. తద్వారా, జలుబు, దగ్గు, కఫం వంటి లక్షణాలు తగ్గుతాయి.

3. యాంటీబాడీల ఉత్పత్తిని పెంచడం: వైరస్‌లు, బాక్టీరియాలు శరీరంపై దాడి చేసినప్పుడు, తిప్పతీగ కషాయం వాటిని నాశనం చేయడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా రక్షించే యాంటీబాడీల ఉత్పత్తిని కూడా ప్రోత్సహిస్తుంది. ఇది దీ సెల్స్ -- ు హెల్పర్ సెల్స్ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది. దీ సెల్స్ వైరస్‌లకు వ్యతిరేకంగా యాంటీబాడీలను తయారు చేస్తాయి. ఈ కణాల పెరుగుదల వల్ల రోగనిరోధక వ్యవస్థ మరింత చురుకుగా పనిచేస్తుంది. తద్వారా శరీరం ఎక్కువ కాలం వ్యాధి రహితంగా ఉంటుంది.

తిప్పతీగ కషాయం తయారీ -- వాడకం:

పల్లెటూర్లలో తాజా తిప్పతీగ ఆకులు సులభంగా లభిస్తాయి. 10-20 ఆకులను నీటిలో వేసి బాగా మరిగించి, వడకట్టి, తేనె కలుపుకుని తాగవచ్చు. నగరాలలో నివసించే వారు తిప్పతీగ పొడిని ఉపయోగించవచ్చు. ఒక గ్లాసు నీటిలో ఒక టేబుల్ స్పూన్ తిప్పతీగ పొడి వేసి, అది అర గ్లాసు అయ్యేవరకూ మరిగించి, వడకట్టి, తేనె కలుపుకుని తాగాలి. ఫాస్టింగ్‌లో ఉన్నప్పుడు కూడా తేనెతో కలిపి ఈ కషాయాన్ని తీసుకోవచ్చు.

అయితే.. తిప్పతీగ కషాయాన్ని చాలామంది రోగనిరోధక శక్తిని పెంచడానికి ఉపయోగిస్తారు. ఇప్పటికే.. దాని సామర్థ్యం గురించి అన్నో అధ్యయనాలు వివరించాయి. సాధారణ బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చినప్పుడు లేదా సీజనల్ మార్పుల వల్ల శరీరం బలహీనపడినప్పుడు తిప్పతీగ కషాయం తీసుకోవడం మంచిది. క్రమం తప్పకుండా 10-15 రోజులు తాగడం వల్ల కొన్ని నెలల పాటు రోగనిరోధక శక్తి చురుకుగా ఉండి, ఇన్ఫ్లమేషన్, అనారోగ్యాల నుండి రక్షణ లభిస్తుంది.

# రోజంతా గంటల తరబడి కూర్చుని పనిచేసేవారికి అలర్ట్.. ఈ సమస్యలు వచ్చే ప్రమాదం అధికం..

ఆధునిక జీవనశైలిలో రోజుకు 8 గంటలకు పైగా కూర్చునే అలవాటు చాలా మందికి సాధారణంగా మారిపోయింది. ఆఫీసులో కంప్యూటర్ ముందు పని చేయడం, ట్రాఫిక్‌లో ఎక్కువసేపు డ్రైవింగ్ చేయడం లేదా ఇంటికి వచ్చాక కూడా మొబైల్, టీవీల ఎదుట గంటల తరబడి కూర్చోవడం వల్ల శరీరంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ముఖ్యంగా కాళ్లలో రక్త ప్రసరణ దెబ్బతిని, భవిష్యత్తులో రక్తనాళాల సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. శరీరం సహజంగా కదలికల కోసం నిర్మాణమైందని, కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్ల కండరాలు పనిచేయకుండా పోతాయని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా కాళ్ల కండరాల కదలికలే రక్తాన్ని తిరిగి గుండె వైపు పంపించడంలో సహాయపడతాయి. అయితే గంటల తరబడి కూర్చుంటే ఈ ప్రక్రియ మందగించి రక్తం కాళ్లలోనే నిలిచిపోవడం ప్రారంభమవుతుంది. దీని వల్ల క్రమంగా రక్తనాళాల పనితీరు దెబ్బతింటుందని పేర్కొంటున్నారు.

**వాపులు రావడం..**

కాళ్లలో రక్త ప్రసరణ సరిగా లేకపోతే మొదట కనిపించే ముఖ్య లక్షణాల్లో ఒకటి మడమలు, పాదాలు, కాళ్ల దిగువ భాగంలో వాపు రావడం. దీన్ని పెరిఫెరల్ ఎడిమా అని పిలుస్తారు. ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రక్తం కాళ్లలో నిలిచిపోవడంతో ద్రవం చర్మ కణజాలాల్లోకి చేరి వాపులకు కారణమవుతుంది. రోజు ముగిసే సమయానికి చెప్పులు బిగుతుగా అనిపించడం లేదా సాక్స్ తీసేసిన తర్వాత మడమల వద్ద గాట్లు కనిపించడం ఈ సమస్యకు సంకేతాలుగా చెప్పవచ్చు. అలాగే స్పైడర్ వీన్స్, వెరికోస్ వీన్స్ కనిపించడం కూడా ఇంకో ముఖ్య హెచ్చరిక సంకేతంగా చెప్పవచ్చు. సాధారణంగా రక్తనాళాల్లో ఉండే చిన్న వాల్వ్‌లు రక్తం వెనక్కి వెళ్లకుండా అడ్డుకుంటాయి. కానీ ఎక్కువసేపు కూర్చోవడం వల్ల కాళ్లలో ఒత్తిడి పెరిగి ఈ వాల్వ్‌లు బలహీనపడతాయి. ఫలితంగా చర్మం కింద ఎరుపు, నీలం లేదా ఊదా రంగులో సన్నని రక్తనాళాలు కనిపించడం ప్రారంభమవుతుంది. మరింత తీవ్రమైతే పెద్దగా వాపులకు గురై, మెలికలు తిరిగిన నీలి రంగు రక్తనాళాలు బయటకు కనిపిస్తాయి. ఇవి కేవలం అందానికి సంబంధించిన సమస్యలే కాకుండా రక్త ప్రసరణలో లోపానికి సంకేతాలని వైద్యులు చెబుతున్నారు.

**డీప్ వెయిన్ థ్రాంబోసిస్..**

చాలాసేపు కూర్చున్న తర్వాత కాళ్లలో చిమ్మటలు రావడం, నిస్సత్తువగా అనిపించడం లేదా సూదులతో గుచ్చినట్లుగా అనిపించడం కూడా ప్రమాద సూచికలుగా చెబుతున్నారు. రక్త ప్రసరణ తగ్గిపోవడంతో నరాలకు సరైన ఆక్సిజన్, పోషకాలు అందక ఈ సమస్యలు వస్తాయి. ముఖ్యంగా కాళ్లు ముడుచుకుని కూర్చోవడం లేదా సరైన కుర్చీలు ఉపయోగించకపోవడం వల్ల నరాలపై ఒత్తిడి పెరిగి పరిస్థితి మరింత తీవ్రమవుతుంది. ఎక్కువసేపు కదలకుండా ఉండటం వల్ల వచ్చే అత్యంత ప్రమాదకర పరిస్థితి డీప్ వెయిన్ థ్రాంబోసిస్ (ణఖ). కాళ్ల లోతైన రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఆ గడ్డ రక్తప్రసరణ ద్వారా ఊపిరితిత్తులకు చేరితే ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంటుంది. కాబట్టి ఎక్కువసేపు కూర్చునే ఉద్యోగాలు చేసే వారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి.



**చిన్న చిన్న అలవాట్లే..**

ఈ సమస్యలను నివారించడానికి చిన్న చిన్న అలవాట్లే చాలనని నిపుణులు సూచిస్తున్నారు. ప్రతి 30 నుంచి 60 నిమిషాలకు ఒకసారి లేచి నడవడం, స్ట్రెచింగ్ చేయడం, కాళ్ల వ్యాయామాలు చేయడం మంచిది. కూర్చునేటప్పుడు రెండు కాళ్లను నేలపై సరిగా ఉంచడం, కాళ్లు మడవకుండా ఉండడం, రోజులో కొంతసేపు కాళ్లను గుండె స్థాయి కంటే ఎత్తుగా పెట్టుకుని విశ్రాంతి తీసుకోవడం ద్వారా రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. రోజంతా కుర్చీలో కూర్చోవడం తప్పనిసరి అయినా, కాళ్ల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. చిన్న లక్షణాలను ముందుగానే గుర్తిస్తే భవిష్యత్తులో తీవ్రమైన రక్తనాళాల సమస్యలను నివారించవచ్చు.

## నిబంధనలకు విరుద్ధంగా వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్

# నిర్వహిస్తున్న వారిపై పోలీసుల ఉక్కుపాదం

**అక్రమ ఫైనాన్స్,వడ్డీ దందాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఏకకాలంలో ఆకస్మిక దాడులు**

**అధిక వడ్డీలతో ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు....**

**అనుమతులు లేకుండా ఫైనాన్స్,వడ్డీ వ్యాపారం చేస్తే కేసులు నమోదు...**

**06 కేసులు నమోదు, రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు 1,77,000 ,విలువ గల బంగారు,వెండి ఆభరణాలు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**రాజన్న సిరిసిల్ల :** జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేకుండా అక్రమ వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై మంగళవారం రోజున ఉదయం పోలీసులు 15 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమ వడ్డీ వ్యాపారం,ఫైనాన్స్ నిర్వహిస్తున్న వారిపై 06 కేసులు నమోదు చేసి రూ.1,39,65,000/- విలువ గల వివిధ డాక్యుమెంట్లు,1,77,000 విలువ గల బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఒక ప్రకటనలో తెలిపారుజిల్లాలో అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించడం, అధిక వడ్డీలతో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు తమకున్న ఉన్న అత్యవసర పరిస్థితి, తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరాలకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయవద్దని ఎస్పీ గారు కోరారు.ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని,అలాగే స్థానిక పోలీసు వారికి పిర్యాదు చేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు.అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై

# ప్రజల్లో అవగాహన పెంచాలి

**రాజన్న సిరిసిల్ల :** మాదక ద్రవ్యాల వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు, వాటి వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అధికారులకు సూచించారు.జిల్లాలో డ్రగ్స్, మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా నియంత్రణకు చేపడుతున్న చర్యలపై అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులు, మాదక ద్రవ్యాల సాగు నివారణ చర్యలు, విద్యార్థులు, యువత డ్రగ్స్ వినియోగించకుండా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన వ్యక్తులను గుర్తించి వారికి వైద్య సేవలు, కౌన్సెలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం ద్వారా బాధితులకు చికిత్స, మానసిక పరమైన మార్గదర్శకత్వం అందిస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. అదనపు ఎస్పీ చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. అనుమానాస్పద



ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తూ, విద్యాసంస్థలు, పబ్లిక్ ప్రదేశాల్లో డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలపై పోలీస్, ఎక్సైజ్, విద్యాశాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.సమావేశంలో ఎక్సైజ్ అధికారి శ్రీనివాసరావు, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

# అరెస్ట్‌కు సిద్ధం... బెయిల్ అడగను

**హైదరాబాద్ :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తాను చేసిన వ్యాఖ్యల వివాదంపై నమోదైన కేసుల విషయంలో రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ నాగేశ్వర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అరెస్ట్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, తాను అరెస్ట్‌కు సిద్ధంగా ఉన్నానని, ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించబోనని స్పష్టం చేశారు. “నాపై కేసు నమోదు చేశారు. ఆ మరుసటి రోజే నన్ను అరెస్ట్ చేస్తారని నాకు సమాచారం అందింది. నేను ఎక్కడికీ వెళ్లను, ఇంట్లోనే ఉంటాను, అరెస్ట్ చేసుకోండి. ఇప్పటివరకు నేను ముందస్తు బెయిల్ పిటిషన్ వేయలేదు, వేయను కూడా. కేసు కొట్టేయాలని క్వాష్ పిటిషన్ కూడా ఇంకా వేయలేదు. నేను అరెస్ట్‌కు సిద్ధం. చేసుకోండి” అని ఆయన సవాల్ విసిరారు.తన జీవితంలో అనేక అనుభవాలు ఉన్నాయని, జైలు జీవితం అనే అనుభవం మాత్రమే మిగిలి ఉందని ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యానించారు. “నాకు విద్యార్థి ఉద్యమాలు, ప్రజా పోరాటాలు, చట్టసభలు, మీడియాలో పనిచేసిన అనుభవాలు ఉన్నాయి. జైలు జీవితం అనుభవం లేదు. ఒకవేళ అది కూడా వస్తే, నా ఆత్మకథ రాసుకోవడానికి అదొక పరిపూర్ణమైన అధ్యాయం అవుతుంది” అని ఆయన పేర్కొన్నారు.కొన్ని రోజుల క్రితం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై ప్రొఫెసర్ నాగేశ్వర్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. దీంతో జనసేన కార్యకర్తలు, నాయకులు ఆయనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫలితంగా ఆయనపై కేసులు నమోదయ్యాయి. అయితే, ఆ తర్వాత ప్రొఫెసర్ నాగేశ్వర్ తన వ్యాఖ్యలను బేషరతుగా ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దీనిపై స్పందించిన జనసేన పార్టీ కూడా, ఆయన వ్యాఖ్యల ఉపసంహరణను ఆమోదిస్తూ ఈ వివాదానికి ముగింపు పలుకుతున్నట్లు అధికారికంగా తెలిపింది. అయినప్పటికీ, అరెస్ట్ ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల



నేపథ్యంలో ప్రొఫెసర్ నాగేశ్వర్ తాజా వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. ఆయనంటే నాకు గౌరవంఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్ తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. “ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?” అని పవన్ మండిపడ్డారు.పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. “తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి” అని ఆయన అన్నారు.గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. “నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి” అని గట్టిగా హెచ్చరించారు.

## కోకాపేట కొత్త చెరువులో ఆక్రమణల తొలగింపు

**22 ఎకరాల మేర కబ్జాలను తొలగించిన హైడ్రా**

**ఖైతలాపూర్లోని రహదారి ఆక్రమణల తొలగింపు**

**హైదరాబాద్ :** హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. చెరువుల ఆక్రమణలపై కన్నెర్రజేసిన హైడ్రా, రహదారిని ఆక్రమించి నిర్మించిన షెడ్డులను తొలగించింది. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, కోకాపేట విలేజ్లోని కొత్త చెరువు ఆక్రమణలను హైడ్రా తొలగించింది. ఎఫ్టీఎల్ పరిధిలో దాదాపు 1.20 ఎకరాల వరకూ ఆక్రమించి గోల్డ్ ఫిష్ విల్లాస్ కోసం ప్లే ఏరియాలు, పార్కుల నిర్మాణం చేపట్టినట్లు గుర్తించారు. × చెరువులో మరో 20 ఎకరాల మేర పలు నిర్మాణ సంస్థల ఆక్రమణలు జరిగాయి. ఫెన్సింగ్ ఏర్పాటు చేసి చెరువును పలు నిర్మాణ సంస్థల ప్రతినిధులు కబ్జా చేసారు. × హైడ్రాకు స్థానికుల నుంచి పెద్దయెత్తున ఫిర్యాదులు. చెరువును కాపాడాలంటూ వినతులు అందాయి. ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖలతో కలిసి హైడ్రా పరిశీలించింది. కోకాపేట కొత్త చెరువు ఎఫ్టీఎల్ పరిధి మొత్తం 72 ఎకరాలు కాగా.. ఇందులో 22 ఎకరాల వరకూ ఆక్రమణలు జరిగినట్టు గుర్తించింది. ఆక్రమణలను నిర్ధారించుకున్నాక మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా, చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో ఆక్రమణలను తొలగించింది. ఫెన్సింగ్లతో పాటు.. రేకులతో ఏర్పాటు చేసిన ప్రహరీలను తొలగించింది.

## ముందు వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఆర్టీసీ డ్రైవర్ పై వేటు

**జగిత్యాల :** వడ్లు కొనమని మంత్రికి చెప్పినందుకు ఒక ఆర్టీసీ డ్రైవర్ పై వేటు పడింది. పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల గురించి జగిత్యాలలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధర్నాకు దిగారు. నిరసన తెలుపుతుంటే ముందు వడ్లు కొనండని చెప్పినందుకు జగిత్యాల డిపోకు చెందిన బస్ డ్రైవర్ పై వేటు వేసి డ్యూటీకి రావద్దని రిమూవల్ లెటర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ఇచ్చారు. అయితే తాను ఏ రాజకీయ పార్టీని లేదా నాయకుడిని విమర్శించలేదని, రైతుల గురించి మాత్రమే మాట్లాడానని డ్రైవర్ అశోక్ అంటున్నాడు. ఆర్ఎం నుంచి రిమూవల్ లెటర్ వచ్చిందని, డ్యూటీకి రావద్దని సూచించినట్లు వెల్లడించాడు.

## ఆర్టీసీ ఆర్ ఎం పై ఎమ్మెల్యే గంగుల మండిపాటు

**కరీంనగర్ :** కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆర్టీసీ ఆర్ ఎం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆర్టీసీ డ్రైవర్ ను సస్పెండ్ చేసిన విషయం పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ధాన్యం కొనుగోలు చేయాలని అన్న డ్రైవర్ ను సస్పెండ్ చేయడం ఏంటి? డ్రైవర్ ఓ పార్టీ కి సంబంధించిన వ్యక్తి కాదని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ అశోక్ ను వెంటనే విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందా

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వాన సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకుందామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ వారికి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం గతంలో ప్రయత్నించినప్పుడు కేసీఆర్ ఆదేశాల మేరకు కొత్తగూడెంలో మహాధర్నా నిర్వహించి అడ్డుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కార్యవర్గ సమావేశం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో మంగళవారం జరిగింది.సంఘం గౌరవాధ్యక్షులు,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యాన ఏర్పాటైన ఈ సమావేశానికి మిరియాల రాజిరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, బొగ్గు గనుల శాఖ పార్లమెంటరీ శాఖ సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా ఉన్న తాను సింగరేణి సంస్థను కాపాడేందుకు పోరాడుతానన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు తీవ్ర నష్టాల్లో ఉన్న ఈ సంస్థను బీఆర్ఎస్ అధినేత, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లాభాల బాట పట్టించారని వివరించారు.సింగరేణి సంస్థ,ఇందులో పని చేస్తున్న కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల తనకు సంపూర్ణ అవగాహన ఉందని, సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత శాఖ మంత్రి కిషన్ రెడ్డి,సీఏండీ జ్యోతిబుద్ధ ప్రసాద్ లతో పలుమార్లు మాట్లాడడం జరిగిందని ఎంపీ రవిచంద్ర తెలిపారు.ఈ సంస్థకు 125 ఏళ్ల ఘనమైన చరిత్ర ఉందని,ఇది ప్రైవేట్ పరం కాకుండా కాపాడేందుకు కేసీఆర్ మార్గనిర్దేశంతో పార్లమెంటులో పోరాడుతానని,ప్రధాని నరేంద్రమోడీతో మాట్లాడుతానని ఎంపీ వద్దిరాజు చెప్పారు.సింగరేణిలో పని చేస్తున్న యువ కార్మికులు సంఘంలో చురుకైన పాత్ర పోషించే విధంగా మరింత ప్రోత్సహిస్తూ,కేసీఆర్ ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు మనమందరం అంకితభావంతో ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు అన్నారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే కోవా లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పుట్టా మధుకర్,బాల్క సుమన్, దివాకర్ రావు,గండ్ర వెంకటరమణారెడ్డి,రేగా కాంతారావు,బానోతు హరిప్రియ,దుర్గం చిన్నయ్య,దిండిగల రాజేందర్,చిరుమళ్ల రాకేష్,కాపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమరులైన కార్మికులు,ఉద్యమకారులను స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు,”జై తెలంగాణ జైజై తెలంగాణ”,జై సింగరేణి జైజై సింగరేణి”,”వర్ధిల్లాలి వర్ధిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి “అంటూ నినాదాలు చేశారు.

## రాబందుల రాజ్యం మనకొద్దు.

**ఇంధనం పెంపుదలను నిరసిస్తూ ఎద్దుల బండ్ల నిరసన**

**పాల్గొన్న వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మెగా రెడ్డి.**

**వనపర్తి :** ఆదాని,అంబానీ లాంటి రాబందులను ప్రోత్సహిస్తూ నిరుపేదలను నిలువు ముంచుతోంది బిజెపి సర్కార్.ఇంధన పెంపుదలను నిరసిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలో చేపట్టిన ఎద్దుల బండ్ల నిరసన ర్యాలీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ కేంద్ర బిజెపి సర్కార్ మొదటి భోగిలో మోదీ రెండో భోగిలో ఆదాని అంబానీ లాంటి వారు ప్రయాణిస్తూ దేశాన్ని రాబందుల పిక్కుతింటున్నారని ఈ డబల్ ఇంజన్ సర్కారుకు చరమగీతం పాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం ఎశ్రీజీ మేఘారెడ్డి, శివసేనరెడ్డి లు వనపర్తి లో ఎద్దుల బండ్లతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం ఇంధనంపై పెంచిన రేట్లు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు.గంటలు మోగిస్తే చప్పట్లు కొట్టినంత మాత్రాన నిరుపేదల సమస్యలు తీరవని, ప్రజలకు అధిక భారం లేకుండా చేయాల్సిన కేంద్ర ప్రభుత్వం అధిక ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు.భారతీయ జనతా పార్టీ నాయకులు వనపర్తి లో ధర్నాలు చేయడం సరికాదని బాధ్యత యుతంగా వ్యవహరించి మోడీ ఇంటి ముందల ధర్నాలు చేసి రాష్ట్రానికి ఏదైనా మేలు చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు.మాయమాటలు చెప్పే అధికారులకు వచ్చిన మోడీ సర్కార్ ఇప్పటికే మూడు పర్యాయాలు ఏడున్నర రూపాయలను పెట్రోల్ డీజిల్ పై పెంచిందని పేర్కొన్నారు.మోడీ సర్కార్ ఇంధనం ధరలను వెంటనే తగ్గించకపోతే జిల్లా మండల గ్రామస్థాయిలోని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి మెడలు వంచాల్సి వస్తుంది అన్నారు.టిఆర్ఎస్ బిజెపి పార్టీలు మంచి దోస్తాన్ మైంటైన్ చేస్తున్నాయని వారి కార్యకలాపాలు నిరసిస్తూ మనం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారుదేశంలోని 19 రాష్ట్రాలలో బిజెపి ప్రభుత్వమే ఉందని మరి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం న్యాయం చేయడం లేదంటూ నిలదీశారు.వడ్ల కొనుగోలు నీతులు చెప్పే నాయకులు వడ్ల కష్టాలు పెంచడానికి మీరు పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలు వాస్తవం కాదా అన్నారు.ఎఫ్ సి ఐ లకు, గోదాములకు సంబంధించి ఎలాంటి చర్యలు చేపట్టకపోగా పైపెచ్చు ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు.వారి నిరంకుష పాలనను నిరసిస్తూ అవసరమైతే ఢిల్లీ వరకు వెళ్లి నరేంద్ర మోడీ సర్కార్ను ముట్టడించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.తెలంగాణలో రేవంత్ రెడ్డి అనే ఇంజన్ ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని రానున్న రోజుల్లో కేంద్రంలోనూ రాహుల్ గాంధీ మరో ఇంజన్ గా మారతారని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్లు, వనపర్తి నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్దయించిన పాల్గొన్నారు

# బిజినెస్

## తగ్గిన బంగారం ధరలు.. రూ.5 వేలు తగ్గిన వెండి




ఇవాళ బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు పతనమయ్యాయి. ఇరాన్ పై అమెరికా సైన్యం తాజాగా దాడులు జరపడంతో సురక్షిత పెట్టుబడులుగా భావించే ఈ లోహాలపై అమ్మకాల ఒత్తిడి పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో బంగారం ఫ్యూచర్స్ సుమారు రూ.1,000 వరకు పడిపోయాయి. ఇక వెండి ఫ్యూచర్స్‌లో కూడా దాదాపు 2 శాతం మేర క్షీణత కనిపించింది. మంగళవారం ఉదయం 10:25 గంటల సమయంలో ఎంసీఎక్స్‌లో జూన్ 5 గోల్డ్ ఫ్యూచర్స్ 0.61% నష్టంతో రూ.971 తగ్గి రూ.1,58,110 వద్ద ట్రేడ్ అయింది. ఇంట్రాడేలో రూ.1,58,000 కనిష్ఠ స్థాయిని తాకింది. మరోవైపు జూలై 3 సిల్వర్ ఫ్యూచర్స్ కూడా అమ్మకాల ఒత్తిడికి గురైంది. ఇంట్రాడేలో సుమారు 2% నష్టంతో రూ.5,000 కంటే ఎక్కువగా పతనమై రూ.2,71,972 కనిష్ఠాన్ని నమోదు చేసింది. కాగా, దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి ప్రదేశాలు, పడవలపై అమెరికా సైన్యం దాడులు జరపడమే ఈ పతనానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. చర్చల కోసం ఇరాన్ తమ ప్రతినిధులను దోహాకు పంపిన సమయంలోనే ఈ దాడులు జరగడం గమనార్హం. అయితే అమెరికా దీనిని 'ఆత్మరక్షణ' చర్యగా పేర్కొన్నది. ఇదిలావుంటే ఈ భౌగోళిక ఉద్రిక్తతల కారణంగానే బులియన్ మార్కెట్లో ధరలు ప్రభావితమయ్యాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

### అటల్ పెన్షన్ యోజన కొత్త రికార్డు!

సామాజిక భద్రతా పథకం 'అటల్ పెన్షన్ యోజన' (ఏపీవై) కింద సభ్యుల సంఖ్య ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026--27) 10 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని పింఛను నిధి నియంత్రణ, అభివృద్ధి మండలి (పీఎఫ్ఆర్డీఏ) చైర్మన్ ఎస్ రామన్ తెలిపారు. 2026 మార్చి చివరికి ఏపీవై సభ్యులు 8.96 కోట్లుగా ఉన్నట్టు చెప్పారు. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2025 మార్చి నాటికి)లో సభ్యుల సంఖ్య 7.61 కోట్లతో పోల్చితే, గత ఆర్థిక సంవత్సరంలో 1.35 కోట్ల మంది కొత్త సభ్యులు జతయ్యారు. 18 శాతం వార్షిక వృద్ధి అంచనా ఆధారంగా సభ్యుల సంఖ్య 10 కోట్ల మార్క్‌ను అధిగమిస్తుందని అంచనా వేస్తున్నట్టు రామన్ పేర్కొన్నారు. ఎన్‌పీఎస్ కూడా పీఎఫ్ఆర్డీఏ నియంత్రణల కిందే నడుస్తుండడం గమనార్హం. 18--25 ఏళ్ల వయసు వారి నుంచి ఎక్కువ మంది సభ్యులు చేరుతున్నారని.. దీర్ఘకాల ఆర్థిక భద్రతపై యువతలో అవగాహన పెరుగుతుండడాన్ని ఇది సూచిస్తున్నట్టు రామన్ చెప్పారు. ఎన్‌పీఎస్ కింద 2026 మార్చి నాటికి 2.17 కోట్ల మంది సభ్యులు ఉండగా, వీరికి సంబంధించి రూ.15.95 లక్షల కోట్ల పింఛను నిధి నిర్వహణలో ఉన్నట్టు రామన్ తెలిపారు. ఈ ఏడాది ఎన్‌పీఎస్ సభ్యుల సంఖ్య 22 శాతం పెరగొచ్చని అంచనా వేశారు

## ఇరాన్ క్షిపణి కేంద్రాలపై అమెరికా దాడులు..

# నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు




దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం తీవ్ర ఒడిదుడుకులతో సాగి చివరికి నష్టాలతో ముగిశాయి. గడిచిన సెషన్‌లో అమెరికా-ఇరాన్ శాంతి చర్చల పురోగతితో దాదాపు వెయ్యి పాయింట్లకుపైగా లాభపడ్డ మార్కెట్లు.. ఇవాళ ఆ జోరును కొనసాగించలేకపోయాయి. దక్షిణ ఇరాన్‌లోని క్షిపణి కేంద్రాలపై అమెరికా దళాలు మళ్లీ దాడులు ప్రారంభించాయన్న వార్తలు, అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలలో మళ్లీ కనిపిస్తున్న కదలికలు మదుపరులలో ఆందోళనలను పెంచాయి. దీనికి తోడు ఇవాళ నెలవారీ డెరివేటివ్స్ ఆప్షన్స్ గడువు ముగిసే రోజు కావడంతో మార్కెట్లలో హెచ్చుతగ్గులు మరింత తీవ్రమయ్యాయి. మంగళవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి దేశీయ బెంచ్‌మార్క్ సూచీలు దాదాపు అర శాతం మేర నష్టపోయాయి. అంతకుముందు సెషన్‌తో పోలిస్తే బీఎస్ఈ సెన్సెక్స్ సుమారు 479 పాయింట్లు క్షీణించి 76,009.7 పాయింట్ల వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 సైతం కీలకమైన 24,000 మార్కును కోల్పోయి దాదాపు 118 పాయింట్ల నష్టంతో 23,913.7 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్‌లు ఉదయం నష్టాలతో ప్రారంభమైనప్పటికీ ఒక దశలో ఐటీ, ఆటో రంగాల మద్దతుతో కోలుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత ఫైనాన్స్, రియల్టీ రంగాలలో పెరిగిన లాభాల స్వీకరణ కారణంగా దలాల్ స్ట్రీట్ మళ్లీ రెడ్ జోన్‌లోకి జారుకుంది. ఈ ప్రతికూల పరిస్థితుల్లోనూ కొన్ని దిగ్గజ కంపెనీల షేర్లు కొనుగోళ్ల మద్దతును పొంది లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు నేటి ట్రేడింగ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి, దాదాపు 3.92 శాతం లాభంతో రూ. 2,961.3 వద్ద స్థిరపడింది. ఆటోమొబైల్ రంగానికి చెందిన టాటా మోటార్స్ షేరు కూడా 3.58 శాతం వృద్ధితో రూ. 386.6 వద్ద ముగిసింది. ఐటీ విభాగం నుండి టెక్ మహీంద్రా షేరు 0.96 శాతం లాభపడి రూ.1,449.3 వద్ద ముగియగా, ఎటర్నల్ లిమిటెడ్ షేరు 0.84 శాతం లాభాన్ని నమోదు చేసింది.

# ఎలక్ట్రిక్ కారును ఆవిష్కరించిన ఫెరారీ



**న్యూఢిల్లీ:** లగ్జరీ కార్ల తయారీ కంపెనీ ఫెరారి కొత్తగా పూర్తి స్థాయి ఎలక్ట్రిక్ కారను ఆవిష్కరించింది. లూస్ అనే ఆ కారు ఖరీదు సుమారు ఆరున్నర లక్షల డాలర్లు. ఇటలీ బ్రాండ్ ఫెరారీ కంపెనీ తొలిసారి ఫైవ్ సీటర్ వాహనాన్ని తయారు చేసింది. లవ్‌ఫ్రమ్ ఏజెన్సీ సహకారంతో దీన్ని డిజైన్ చేశారు. సోషల్ మీడియాలో కొత్త ఎలక్ట్రిక్ ఫెరారీ కారుపై ప్రశంసలు కురుస్తున్నాయి. మాస్టర్‌క్లాస్ డిజైన్‌లో ఉన్నట్లు కొందరు పేర్కొన్నారు. అయితే ఎలక్ట్రిక్ కార్ల వ్యాపారంలో ప్రస్తుతం డిమాండ్ తక్కువగా ఉంది. దీంతో సూపర్ కార్లు తయారు చేసే లాంబోర్గిని, పోర్ష్ కంపెనీలు ప్రస్తుతం ఈవీ కార్లను అనుకున్నంత ఉత్పత్తి చేయడం లేదు. చైనా బ్రాండ్ల నుంచి తీవ్రమైన పోటీ ఉన్న నేపథ్యంలోనూ లగ్జరీ కంపెనీలు ఈవీ కార్లను లాంచ్ చేయలేకపోతున్నాయి. లూస్ అంటే ఇటలీ భాషలో కాంతి అని, ఈ కారును డెవలప్ చేసేందుకు అయిదేళ్లు పట్టిందని ఫెరారీ సీఈవో బెనడెట్టో విగ్నా తెలిపారు. లూస్ ఎలక్ట్రిక్ కారు వీల్స్‌కు ఎలక్ట్రిక్ మోటార్లు ఉన్నాయని, కేవలం 2.5 సెకన్లలో ఆ కారు 96 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని ఫెరారీ నిపుణులు చెబుతున్నారు. కారుకు సంబంధించిన అన్ని పరికరాలను ఇన్‌హౌజ్‌లోనే తయారీ

# అర్ష్‌దీప్ సింగ్‌కు ఏమైంది..

## ఏకంగా 200లకుపైగా పోస్ట్‌లు డిలీట్.. అసలు రీజన్ అదేనా..?

భారత క్రికెట్ జట్టు యువ పేసర్, పంజాబ్ కింగ్స్ ఆటగాడు అర్ష్‌దీప్ సింగ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో జరిగిన ఒక ఊహించని పరిణామం ఇప్పుడు క్రీడా వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మైదానంలోనే కాకుండా సామాజిక మాధ్యమాల్లోనూ ఎంతో చురుగ్గా ఉంటూ అభిమానులను అలరించే ఈ స్పీడ్‌స్టర్, తాజాగా తన ఖాతా నుంచి ఏకంగా 200కు పైగా పోస్టులను తొలగించి అందరికీ పెద్ద షాక్ ఇచ్చాడు.

**నెట్టింట అర్ష్‌దీప్ సంచలన నిర్ణయం..**

క్రికెట్ ప్రపంచంలో అర్ష్‌దీప్ సింగ్ ఆటతీరుతో పాటు ఆయన చేసే వినోదాత్మక వీడియోలకు, రీల్స్‌కు విపరీతమైన ఆదరణ ఉంది. తీరిక సమయం దొరికినప్పుడల్లా తోటి ఆటగాళ్లతో కలిసి సరదాగా వీడియోలు చేస్తూ అభిమానులతో పంచుకోవడం ఆయనకు అలవాటు. అయితే, తాజాగా ఆయన తన ఇన్‌స్టాగ్రామ్ పేజీని పూర్తిగా ప్రక్షాళన చేశాడు. ప్రస్తుతం ఆయన ఖాతాలో కేవలం 44 పోస్టులు మాత్రమే మిగిలాయి. అందులోనూ ఎక్కువ భాగం వివిధ వ్యాపార ప్రకటనలకు సంబంధించినవే కావడం గమనార్హం.

**కోహ్లీతో చేసిన రికార్డు వీడియో కూడా మాయం..!**

గత ఏడాది డిసెంబర్ నెలలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో కలిసి అర్ష్‌దీప్ చేసిన ఒక ప్రత్యేక వీడియో సామాజిక మాధ్యమాల్లో సంచలనం సృష్టించింది. దాదాపు 15 మిలియన్లకు పైగా వీక్షణలు (వ్యూస్) సాధించిన ఆ అరుదైన వీడియోను సైతం అర్ష్‌దీప్ ఇప్పుడు తొలగించాడు. దీంతో ఆరాధ్య ఆటగాడికి అసలు ఏమైంది? ఎందుకిలా పాత జ్ఞాపకాలన్నింటినీ చెరిపేస్తున్నాడంటూ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుక బలమైన కారణాలే ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

**వివాదాల సుడిగుండంలో యువ పేసర్..**

గత కొన్ని రోజులుగా అర్ష్‌దీప్ సోషల్ మీడియాలో ఏ పోస్ట్ పెట్టినా అది కాస్తా వివాదాలకు దారితీస్తోంది. కొద్దిరోజుల క్రితం ఆయన విమాన ప్రయాణంలో ఉన్నప్పుడు తీసిన ఒక వీడియో తీవ్ర దుమారం రేపింది. ఆ వీడియోలో తోటి ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ ఈ-సిగరెట్ (వేపింగ్) కాలుస్తూ కెమెరాకు దొరికిపోయాడు. ఈ సంఘటన క్రీడా




వర్గాల్లో తీవ్ర విమర్శలకు దారితీయడంతో, భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా స్పందించింది. లీగ్ మ్యాచ్‌లు ముగిసేవరకు సోషల్ మీడియాలో ఎలాంటి వీడియోలు చేయకూడదంటూ అర్ష్‌దీప్‌ను గట్టిగా హెచ్చరించినట్లు సమాచారం.

**ఫ్రాంఛైజీ కఠిన నిబంధనలు.. దెబ్బకు దిగొచ్చిన ఆటగాడు?**

ఇదిలా ఉండగానే, ముంబై ఇండియన్స్‌తో మ్యాచ్‌కు ముందు అర్ష్‌దీప్ పంచుకున్న మరో వీడియో వివాదాన్ని మరింత పెద్దది చేసింది. తోటి ఆటగాడు తిలక్ వర్మ చర్మ రంగును ఉద్దేశిస్తూ 'ఓయ్.. అంధేరా' (చీకటి) అంటూ అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. జాతివివక్ష పూరిత వ్యాఖ్యల కిందకు ఇవి వస్తాయంటూ నెటిజన్లు అర్ష్‌దీప్‌పై మండిపడ్డారు. ఈ వరుస వివాదాల నేపథ్యంలో పంజాబ్ కింగ్స్ యాజమాన్యం తమ ఆటగాళ్లపై కఠినమైన నిబంధనలు విధించినట్లు వార్తలు వస్తున్నాయి. ఇకపై ఆటగాళ్లు తమ వ్యక్తిగత ఖాతాల నుంచి జట్టుకు సంబంధించిన ఎలాంటి వీడియోలను పోస్ట్ చేయకూడదని, ఏవైనా ఉంటే ఫ్రాంఛైజీ అధికారిక ఖాతాల ద్వారానే విడుదల చేయాలని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈ మానసిక ఒత్తిడి వల్లే అర్ష్‌దీప్ తన పాత పోస్టులన్నింటినీ డిలీట్ చేసి ఉంటాడని నెటిజన్లు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ఐపీఎల్ 2026 సీజన్లో పంజాబ్ జట్టు ఆరంభంలో అద్భుతంగా రాణించినప్పటికీ, ఆ తర్వాత వరుస ఓటములతో ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకున్న

# స్పోర్ట్స్

## కార్ల్‌సన్ తొలి రౌండ్‌లోనే.. గుకేశ్, ప్రజ్ఞానంద శుభారంభం..!




నార్వే చెస్ టోర్నీలో తొలిరోజే సంచలనం నమోదైంది. ఫేవరెట్ ఆటగాడైన వరల్డ్ నంబర్ 1 మాగ్నస్ కార్ల్‌సన్ కు ఊహించని ఓటమి ఎదురైంది. తొలి రౌండ్‌లోనే అలిరెజా ఫిరౌజా చేతిలో కార్ల్‌సన్ పరాజయం పాలయ్యాడు. ప్రపంచ ఛాంపియన్ డి.గుకేశ్ మారథాన్ పోరులో డ్రాతో గట్టెక్కగా, భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద అద్భుత పోరాట పటిమతో శుభారంభం చేశాడు. మహిళల విభాగంలో దివ్య దేశ్‌ముఖ్ ధాటికి ఛాంపియన్ జు వెంజున్ చేతులెత్తేసింది. నార్వే చెస్ తొలి రౌండ్‌లో భారత కుర్రాడు గుకేశ్‌కు విన్సెంట్ కెయ్‌మెర్(జర్మనీ) నుంచి గట్టిపోటీ ఎదురైంది. దాదాపు ఐదు గంటల పాటు సాగిన మ్యాచ్‌లో ప్రత్యర్థి 144 ఎత్తులు వేయడంతో గుకేశ్ చెమటోడ్చక తప్పలేదు. ట్రై బ్రేకర్‌లో పుంజుకున్న భారత స్టార్ 1.5 పాయింట్లు సాధించాడు. పొరపాటుకు భారీ మూల్యం చెల్లించుకున్నాడు. ప్రజ్ఞానంద సైతం ట్రై బ్రేకర్‌లోనే వెస్లేను చిత్తు చేశాడు. ఎదురుదాడి వ్యూహంతో ఆడిన భారత గ్రాండ్‌మాస్టర్ 1.5 పాయింట్లతో గుకేశ్‌తో సంయుక్తంగా రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మహిళల విభాగంలో భారత గ్రాండ్‌మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ సంచలన ఆటతో ఛాంపియన్ జు వెంజున్‌కు చెక్ పెట్టింది. ట్రై బ్రేకర్‌లో జోరు చూపించి విజేతగా నిలిచింది.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713